పెన్ పవర్

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టీ. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక :302 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : తిరుపతి | శుక్రవారం 6 నవంబర్ 2026 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :302 PAGES :8 | EDITOR : G. A. RAO (ANAND GANTYADA) | PUBLISHED : TIRUPATI | FRI 6 NOVEMBER 2026 | PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur



- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సాగిన ప్రక్రియ
- ప్రాథమిక అంచనాల ప్రకారం 65--68% పోలింగ్ నమోదు
- నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు

పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరంలో కీలక ఘట్టమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షం కారణంగా ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. చెదురుమదురు ఘర్షణలు, వాగ్వాదాలు మినహా పోలింగ్ ప్రక్రియ చాలా వరకు ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు.

- మిగతా 2లో



- ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ వేళ పలు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు
- కర్నూలు జిల్లా గుమ్మనూరులో తెదేపా, భాజపా శ్రేణుల మధ్య ఘర్షణ.. ఆరుగురికి గాయాలు
- కడప జిల్లా పులివెందులలో రాళ్లు, పెట్రోల్ బాంబులతో పరస్పర దాడులు
- అనంతపురం జిల్లా మరుట్లలో బ్యాలెట్ బాక్సును ధ్వంసం చేసినట్లు ఆరోపణలు
- పోలీసులపై దాడిలో ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలు
- పోలేపల్లి, చిందర్లపల్లిలోనూ రాజకీయ పార్టీల కార్యకర్తలపై దాడులు
- ఉద్రిక్తతల నేపథ్యంలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు

ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పలు జిల్లాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో రాజకీయ పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. రాళ్లు, కర్రలతో దాడులు చేయడంతో పాటు పెట్రోల్ బాంబులు విసిరిన ఘటనలు కలకలం రేపాయి. మరోవైపు పోలింగ్ కేంద్రంలోకి చొరబడిన కొందరు బ్యాలెట్ బాక్సును ధ్వంసం చేయడం ఆందోళన కలిగించింది.

గుమ్మనూరులో తెదేపా, భాజపా శ్రేణుల మధ్య ఘర్షణ
కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం గుమ్మనూరులో తెదేపా, భాజపా కార్యకర్తల మధ్య వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసింది. పోలింగ్ కేంద్రంలోకి వెళ్తున్న వైకాపా ఏజెంట్‌ను భాజపా నేత నారాయణ ప్రశ్నించడంతో ఇరు పార్టీల శ్రేణుల మధ్య వాగ్వాదం మొదలైంది. పరిస్థితి అదుపుతప్పడంతో ఇరువర్గాలు కారం పొడి చల్లుకుంటూ రాళ్లు, కర్రలతో పరస్పరం దాడులకు దిగాయి. ఈ ఘటనలో ఆరుగురు గాయపడ్డారు.

పులివెందులలో పెట్రోల్ బాంబులతో దాడులు
కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని ఎర్రిపల్లెలోనూ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలింగ్ కేంద్రం వద్దకు పెద్ద సంఖ్యలో వైకాపా కార్యకర్తలు చేరుకోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో తెదేపా, వైకాపా శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణకు దారితీసింది. ఇరువర్గాలు రాళ్లు, పెట్రోల్ బాంబులతో దాడులకు దిగడంతో పరిస్థితి భయానకంగా మారింది. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను చెదరగొట్టారు. పోలింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

- మిగతా 2లో

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు..
కూటమిపై జగన్ ఫైర్



తాడేపల్లి: ఇప్పుడు జరుగుతున్నవి ఎన్నికలేనా? అని వైకాపా అధ్యక్షుడు వై.ఎస్. జగన్ ప్రశ్నించారు. శకుని మాయాపాచికల మాదిరిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. అధికార దుర్వినియోగం, రౌడీయిజంతో ఎన్నికలు నిర్వహించారని ఆక్షేపించారు. తాడేపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడారు. ఇవి ఎలక్షన్లో.. సెలక్షన్లో తెలియడం లేదని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి రాబోయే తరాలకు తప్పుడు సందేశం

- మిగతా 2లో

చెన్నైలో వైఎస్ అనిల్ కుమార్తె వివాహ వేడుక..
ఒకే వేదికపై జగన్, సీఎం విజయ్, కేటీఆర్



- చెన్నైలో వైఎస్ కుటుంబ వివాహ వేడుకకు హాజరైన జగన్ దంపతులు
- నూతన వధూవరులు శ్రేయ-ఉజ్వల్‌ను ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు
- వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సీఎం విజయ్, నటి త్రిష
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పెళ్లి వేడుక ఫొటోలు

పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధ్యక్షుడు జగన్, ఆయన అర్ధాంగి వైఎస్ భారతి చెన్నైలో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుక పలువురు రాజకీయ, వ్యాపార, సినీ ప్రముఖుల కలయికతో ఓ అరుదైన ఘట్టానికి వేదికైంది.

- మిగతా 2లో

చంద్రబాబుపై కేసులు.. సీబీఐ విచారణ పిల్‌పై
హైకోర్టులో వాడివేడి వాదనలు




- సీఎం చంద్రబాబుపై సీఐడీ కేసుల బదిలీ పిల్‌పై విచారణ
- కేసులను సీబీఐకి అప్పగించాలని పిటిషనర్ అభ్యర్థన
- కేసుల్లో ఆధారాలు లేవని, ఇప్పటికే మూసివేశామని ప్రభుత్వ వాదన
- వాదనల అనంతరం విచారణను నవంబర్ 10కి వాయిదా వేసిన హైకోర్టు

పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై గతంలో సీఐడీ నమోదు చేసిన కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టులో విచారణ జరిగింది. నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా విచారణ జరిపించాలన్న ఈ పిల్‌పై గురువారం ఇరుపక్షాల వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ నేతృత్వంలోని ధర్మాసనం,

- మిగతా 2లో

పోలింగ్‌తో పనేలేదు..
కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి రాజ్యసభ ఎన్నిక ఏకగ్రీవం



పెన్ పవర్ డెస్క్: బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో హర్దీప్

- మిగతా 2లో



“సాయన్న పేరులోనే సాయముందిరా!”..
పార్టీ సన్నాహక గీతం పంచుకున్న విజయసాయిరెడ్డి

- వైసీపీకి రాజీనామా చేసి, సొంత పార్టీ ఏర్పాటు చేస్తున్న విజయసాయిరెడ్డి
- నవంబరు 11న పార్టీ పేరు ప్రకటించనున్న వైనం
- సన్నాహక గీతంతో పార్టీ ఏర్పాటు ప్రక్రియ ముమ్మరం

- మిగతా 2లో

ఆ సమాధానాలు తట్టుకోలేక
పారిపోతారు
రాహుల్‌పై అమిత్‌షా ధ్వజం



పెన్ పవర్ డెస్క్: ప్రధాని మోదీ బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తోన్న డిమాండ్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తప్పుపట్టారు. రాజకీయ చర్చను వీధుల్లో కాకుండా పార్లమెంట్‌లో పెట్టాలని మంత్రి సవాల్ విసిరారు. ప్రభుత్వం

- మిగతా 2లో



అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే
24 గంటల లెక్క..
అరెస్ట్ పై పోలీసులకు సుప్రీంకోర్టు కీలక సూచన!

- వాస్తవ నిర్బంధ సమయం నుంచే 24 గంటల లెక్క
- అభికారిక అరెస్టు నమోదు సమయం ప్రాతిపదిక కాదన్న సుప్రీం
- ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని సూచన
- గడువు దాటితే వెంటనే విడుదల చేయాలని స్పష్టీకరణ
- అసలు నిర్బంధ సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సూచన

- మిగతా 2లో

జంతర్ మంతర్ హింస.. ఎలాంటి
ఫిర్యాదులూ అందలేదు



పెన్ పవర్ డెస్క్: కాక్రోచ్ జనతా పార్టీ జులైలో జంతర్ మంతర్‌లో నిర్వహించిన ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై సుప్రీంకోర్టు ‘హైపవర్డ్ విచారణ కమిటీ’)ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే, హింస వల్ల ప్రభావితమైన వ్యక్తుల నుంచి

- మిగతా 2లో

పెన్ పవర్

శుక్రవారం 6 నవంబర్ 2026



లద్దాక్ ప్రాంతాల్లో కరెంట్ ...

మనిషికి బలంగా అనుకుంటే ప్రకృతి కూడా సహకరిస్తుంది. ప్రతికూల పరిస్థితి కూడా చిన్నబోతుంది. ఎముకలు కొరికే చలి.. కనుచూపుమేర మంచుకొండలు.. అడుగు తీసి అడుగు వేయాలంటే కష్టం.. ఇలాంటి చోట కొంతమందికి పనే దైవం. విధి నిర్వహణే వారికి శిరోధార్యం ఇలాంటి ఇబ్బందుల్లో కూడా వారు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. ప్రజల ఇబ్బందులతో పోల్చితే.. ఇవి ఒక ఇబ్బందులా అని వారు అనుకున్నారు.. అంతేకాదు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రాణాల సైతం లెక్క చేయలేదు. దీనికి సంబంధించిన ఒక వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తోంది.జమ్ము కాశ్మీర్లోని లద్దాక్ ప్రాంతంలో విద్యుత్ సౌకర్యాలను మరింత పెంపొందించేందుకు కార్మికులు కృషి చేస్తున్నారు. వారు చేస్తున్న పని ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలకు కూడా విద్యుత్ సదుపాయం కల్పించాలని లక్ష్యంతో అక్కడి ప్రభుత్వం అడుగులు వేస్తోంది ప్రభుత్వ లక్ష్యానికి తగ్గట్టుగా సిబ్బంది అత్యంత కఠినమైన వాతావరణంలో పని చేస్తున్నారు. ఉష్ణోగ్రతలు మైనస్ 10 డిగ్రీలకు పడిపోయినప్పటికీ పనులు ఏమాత్రం ఆపడం లేదు.వందల అడుగుల ఎత్తులో విద్యుత్ స్తంభాలు.. లైన్లకు సంబంధించిన పనులు చేస్తున్నారు. చుట్టూ మంచుకొండలు.. కింద లోతైన లోయలు.. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా సరే ప్రమాదం జరిగే పరిస్థితులు.. అయినప్పటికీ కార్మికులు ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పనులు చేస్తున్నారు.లద్దాక్ ప్రాంతంలోని నుబ్రా ర్యాలీ.. సియాచిన్ గ్లేషియర్ వంటి ప్రాంతాలలో పనులు జరుగుతున్నాయి. సాధారణ సమయంలో విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేయడమే చాలా శ్రమతో కూడుకుంటుంది. అలాంటిది మంచు ప్రాంతాలలో.. అత్యంత ఎత్తైన ప్రదేశాలలో విద్యుత్ సదుపాయం కల్పించడం అంటే మామూలు ఇబ్బంది కాదు. అక్కడి వాతావరణం ఇప్పుడు ఎలా ఉంటుందో ఎవరూ చెప్పలేరు. తీవ్రమైన చలి.. బలమైన గాలులు.. మంచు వల్ల పనులకు నిత్యం ఆటంకాలు కలుగుతూ ఉంటాయి. అయినప్పటికీ నిర్ణయించిన గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేసేందుకు సిబ్బంది పనిచేస్తున్నారు.ఈ పనులకు సంబంధించిన వీడియోలు బయటికి వచ్చాయి. దీంతో చాలామంది కార్మికుల శ్రమను కొనియాడుతున్నారు. ప్రశంసలు కురిపిస్తున్నారు. మన ఇంట్లో వెచ్చగా ఉంటూ.. విద్యుత్ కాంతుల మధ్య జీవితాన్ని కొనసాగిస్తున్నామంటే.. దాని వెనుక ఇటువంటి కార్మికుల శ్రమ ఉంటుందని చాలా మంది వ్యాఖ్యానిస్తున్నారు. మైనస్ పది డిగ్రీల చలిలో.. వందల అడుగుల ఎత్తులో వారు చేస్తున్న ఈ సాహసానికి నిజంగా హాట్సాఫ్ చెప్పాల్సిందే.

చెన్నైలో వైఎస్ అనిల్ కుమార్తె వివాహ వేడుక.. ఒకే వేదికపై జగన్, సీఎం విజయ్, కేటీఆర్

- మొదటి పేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే, జగన్ బంధువు వైఎస్ అనిల్ రెడ్డి కుమార్తె శ్రేయ వివాహం ఉజ్వల్‌తో చెన్నైలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జగన్ దంపతులు, వేదికపైకి వెళ్లి నూతన జంట శ్రేయ–ఉజ్వల్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం ఆనందమయంగా, సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

ఈ వివాహ వేడుక ఓ అరుదైన రాజకీయ కలయికకు కేంద్రంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో పాటు తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, తెలంగాణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా హాజరయ్యారు. ముగ్గురు కీలక నేతలు ఒకే వేదికపై కనిపించడం అక్కడున్న వారిని ఆకర్షించింది. జగన్ తల్లి వైఎస్ విజయమ్మ, ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఆయన తనయుడు ఎంపీ మిథున్ రెడ్డి తదితరులు ఈ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.కాగా, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, ప్రముఖ నటి త్రిషతో కలిసి ఈ వేడుకకు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇరువురూ నూతన దంపతులను అభినందించారు. ఒకే వేదికపై రాజకీయ, వ్యాపార, సినీ రంగ ప్రముఖులు సందడి చేయడంతో ఈ వివాహ మహోత్సవానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.

ఆ సమాధానాలు తట్టుకోలేక పారిపోతారు

- మొదటి పేజీ తరువాయి

నుంచి వచ్చే సమాధానాలను రాహుల్ తట్టుకోలేరని ఎద్దేవా చేశారు.“బాధ్యతాయుతమైన చర్చ జరగాలని మీరు అనుకుంటే.. మీ ఆందోళనల్లో సత్యం, తర్కం ఉంటే.. రండి పార్లమెంట్‌లో చర్చించుకుందాం. ఎదురెదురుగా కూర్చొని మాట్లాడుకుందాం. కానీ, మా సమాధానాలను మీరు తట్టుకోలేరు. ఎప్పటిలాగే పారిపోతారు. పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగించడమే కాంగ్రెస్ (జశీఅస్త్రతీవం) పనిగా పెట్టుకుంది. బాయ్‌కాట్‌లను రాజకీయ వ్యూహంగా మార్చుకుంది. పార్లమెంట్‌లో కీలకమైన చర్చలను తప్పించుకుంటూ.. గందరగోళం సృష్టించేందుకు వీధుల్లో జనాలను సమీకరించుకుంటున్నారు” అని హరియాణాలో జరిగిన సభలో అమిత్ షా మండిపడ్డారు. హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో అమిత్‌షా, ఇతర కీలక నేతలంతా ‘లోక్‌తంత్ర బచావో, అరాజకతా హఠావో’ పేరిట పాదయాత్రలో పాల్గొన్నారు. సర్‌పై చర్చించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు. “2014లో సర్ ఉందా..? అయినా సరే మీ పార్టీ తుడిచిపెట్టుకుపోయింది. 2019, 2024లోనూ మీకదే పరిస్థితి. అప్పుడు కూడా సర్ లేదు. వీధుల్లో జనాలను సమీకరించే ప్రయత్నాలను రాహుల్ (ఝష్ట్రబశ్రీ +ఝఅఽష్ట్రఱ) కొనసాగిస్తే.. భాజపా నుంచి తగిన సమాధానం వస్తుంది” అని పేర్కొన్నారు.

దేశాన్ని అస్థిరపరిచేందుకు విపక్షాలు విదేశీ శక్తుల సాయం తీసుకుంటున్నాయంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై బహిరంగ చర్చకు రావాలని రాహుల్ (ఝష్ట్రబశ్రీ +ఝఅఽష్ట్రఱ) డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. మోదీయే విదేశీ శక్తుల అండతో ప్రధాని పీఠాన్ని కాపాడుకుంటున్నారని విమర్శించారు. లోక్‌సభలో చర్చ అంటారుకానీ తాను మాట్లాడకుండా మైక్ కట్ చేస్తారని ఆరోపించారు.

ఏపీలో పరిషత్ పోరు.. రణరంగంగా మారిన పోలింగ్ కేంద్రాలు!

అనంతపురంలో బ్యాలెట్ బాక్సు ధ్వంసం

అనంతపురం జిల్లాలోని కూడేరు మండలం మరుట్ల పోలింగ్ కేంద్రంలో తీవ్ర అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంది. వైకాపా నేతలు బ్యాలెట్ బాక్సును బయటకు తీసుకొచ్చి రాళ్లతో ధ్వంసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై కూడా దాడి జరగడంతో ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడ్డారు.

మరికొన్ని ప్రాంతాల్లోనూ దాడులు

బ్రహ్మసముద్రం మండలం పోలేపల్లిలో పోలింగ్ కేంద్రం వెలుపల ఉన్న తెదేపా కార్యకర్తలపై దాడి జరిగినట్లు సమాచారం. శెట్టూరు మండలం చిందర్లపల్లిలో పోలింగ్ కేంద్రంలోకి చొరబడిన కొందరు తెదేపా ఏజెంట్లపై దాడి చేశారు. ఈ ఘటనలో గాయపడిన అమిలినేని యశ్వంత్‌ను చికిత్స కోసం
ఆసుపత్రికి తరలించారు.వరుస ఘర్షణలతో పరిషత్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై ఆందోళన వ్యక్తమవుతోంది. పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు ఆయా ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

ఏపీలో ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్.. రేపు కౌంటింగ్

మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 58.55% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి ఈ శాతం 65 నుంచి 68 శాతం మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనగా, కొన్ని గిరిజన, తీర ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తక్కువగా నమోదైనట్లు సమాచారం. ఈ ఎన్నికల బరిలో నిలిచిన సుమారు 21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 77 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 9,821 ఎంపీటీసీ స్థానాలకు గాను 2,051 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఈరోజు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగినప్పటికీ, పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల పెట్రోల్ బాంబులతో దాడులు జరిగాయి. కొన్ని చోట్ల ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో దాడులకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అయితే, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనల వల్ల పోలింగ్‌కు పెద్దగా అంతరాయం కలగలేదు.పోలింగ్
ముగిసిన వెంటనే అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీళ్లు వేసి, కట్టుదిట్టమైన భద్రత నడుమ వాటిని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఏవైనా కేంద్రాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే, నవంబర్ 6న అక్కడ రీ-పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ ఫలితాల ఆధారంగా నవంబర్ 11, 12 తేదీల్లో ఎంపీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. దీంతో స్థానిక ప్రజాప్రతినిధుల ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

“సాయన్న పేరులోనే సాయముందిరా!”.. పార్టీ సన్నాహక గీతం పంచుకున్న విజయసాయిరెడ్డి

వైసీపీకి రాజీనామా చేసి సొంత రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమైన రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి, తన పార్టీ విషయంలో కీలక అడుగు ముందుకేశారు. పార్టీ పేరును అధికారికంగా ప్రకటించకముందే, తన భావజాలాన్ని, లక్ష్యాలను ప్రతిబింబించేలా రూపొందించిన ఒక సన్నాహక గీతాన్ని గురువారం సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. “సాయన్న పేరులోనే సాయముందిరా.. విజయసాయిరెడ్డి అన్న అడుగులోనే విజయముందిరా!” అంటూ సాగే ఈ గీతం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

విజయసాయిరెడ్డి తన కొత్త రాజకీయ పార్టీ పేరును నవంబర్ 11న ప్రకటించనున్నట్లు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ ప్రకటనకు కొద్దిరోజుల ముందే ఈ పాటను విడుదల చేయడం ద్వారా, ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. తన అనుచరుల్లో, కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకే ఈ గీతాన్ని విడుదల చేసినట్లు తెలుస్తోంది.ఒకప్పుడు వైసీపీలో నంబర్ 2గా, అత్యంత కీలక నేతగా చక్రం తిప్పిన విజయసాయిరెడ్డి ప్రస్థానం అనూహ్య మలుపులు తిరిగింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరఫున లోక్‌సభకు పోటీ చేసి ఓటమి పాలైన నాటి నుంచి ఆయన పార్టీ కార్యక్రమాలకు, నాయకత్వానికి క్రమంగా దూరం జరుగుతూ వచ్చారు. ఈ పరిణామాల మధ్య పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆయన, ఆ తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డిపై తీవ్రమైన ఆరోపణలు చేసి సంచలనం సృష్టించారు.వైసీపీతో బంధం తెంచుకున్న తర్వాత ఆయన ఏదైనా జాతీయ పార్టీలో చేరతారని లేదా మరో ప్రాంతీయ పార్టీలో కీలక పాత్ర పోషిస్తారని విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే, ఆ ఊహాగానాలన్నింటికీ తెరదించుతూ, ఆయన సొంతంగానే రాజకీయ శక్తిగా ఎదిగేందుకు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ఇప్పుడు కొత్త పార్టీ ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు.

అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే 24 గంటల లెక్క..

అరెస్ట్ పై పోలీసులకు సుప్రీంకోర్టు కీలక సూచన!

అరెస్టు చేసిన వ్యక్తిని 24 గంటల్లోగా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలన్న రాజ్యాంగ నిబంధనపై సుప్రీంకోర్టు కీలక వివరణ ఇచ్చింది. పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసిన సమయం నుంచి కాకుండా.. వాస్తవంగా నిర్బంధించిన క్షణం నుంచే లెక్కించాలని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించి అదుపులోకి తీసుకున్న సమయమే ఈ గడువుకు ప్రాతిపదిక అని తేల్చిచెప్పింది.త్రిపురలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసులో బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ నలుగురు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ కీలక తీర్పు వెలువరించింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు స్పష్టత ఇచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(2) ప్రకారం అరెస్టయిన వ్యక్తిని ప్రయాణానికి అవసరమైన సమయాన్ని మినహాయించి 24 గంటల్లోగా సమీప మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలి. మేజిస్ట్రేట్ అనుమతి లేకుండా అంతకుమించి నిర్బంధంలో ఉంచడానికి వీల్లేదు. సోదాలు, స్వాధీనం ప్రక్రియ పూర్తయ్యాక పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసినప్పటి నుంచే 24 గంటల గడువు ప్రారంభమవుతుందని భావించడం చట్టవిరుద్ధమే కాకుండా రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

వాస్తవంగా నిర్బంధించిన సమయం నుంచి 24 గంటలు దాటినా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచకపోతే సంబంధిత వ్యక్తిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ గడువును లెక్కించేటప్పుడు అరెస్టు చేసిన ప్రాంతం నుంచి మేజిస్ట్రేట్ కోర్టుకు చేరుకోవడానికి పట్టే ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని స్పష్టం చేసింది.అంతేకాదు, 24 గంటల్లోగా కోర్టు ఎదుట హాజరుపరిచినంత మాత్రాన నిర్బంధం చట్టబద్ధమైనట్లు కాదని ధర్మాసనం తెలిపింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 58 ప్రకారం.. కేసు పరిస్థితులకు అనుగుణంగా నిర్బంధ సమయం సహేతుకంగా ఉండేలా దర్యాప్తు సంస్థలు చూసుకోవాలని పేర్కొంది.నిందితుడిని తమ ఎదుట హాజరుపరిచినప్పుడు అతడి స్వేచ్ఛకు భంగం కలిగించిన అసలు తేదీ, సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాజ్యాంగం నిర్దేశించిన 24 గంటల గడువు పాటించారా? లేదా? అన్నది స్వతంత్రంగా పరిశీలించాలని సూచించింది. నిర్బంధం సహేతుకమైన సమయాన్ని మించిందని భావిస్తే తదుపరి రిమాండ్‌కు అనుమతి నిరాకరించే అధికారం మేజిస్ట్రేట్‌కు ఉంటుందని స్పష్టం చేసింది.

జంతర్ మంతర్ హింస.. ఎలాంటి ఫిర్యాదులూ అందలేదు

- మొదటి పేజీ తరువాయి

ఇప్పటివరకు దాదాపు ఎలాంటి ఫిర్యాదులూ అందలేదని ఆ కమిటీ గురువారం సర్వోన్నత న్యాయస్థానానికి తెలియజేసింది. తగిన ఆధారాలు లేకపోవడం వల్ల ఆ ఘటనలపై కమిటీ ప్రస్తుతానికి ఎలాంటి నిర్ధారణకు రాలేకపోతోందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ ధర్మాసనం పేర్కొంది.

“దిల్లీలో జులై 20న సీజేపీ నేతృత్వంలో ‘చలో పార్లమెంట్’ మార్చ్ సందర్భంగా చోటుచేసుకున్న హింసపై ఫిర్యాదులను ఆహ్వానిస్తూ 149 వార్తాపత్రికల్లో నోటీసులు జారీ చేశాం. అయితే, ఆన్‌లైన్‌లో గానీ, నేరుగా గానీ దాదాపు ఎటువంటి ఫిర్యాదులూ అందలేదు. అక్టోబర్ 21న సైతం మరోసారి ఫిర్యాదులను ఆహ్వానించాం” అని సుప్రీంకోర్టుకు విచారణ కమిటీ తెలియజేసింది. ఈ క్రమంలోనే జంతర్‌మంతర్ హింసకు సంబంధించిన పిటిషన్లు, వీడియోలు, ఫిర్యాదులను హైపవర్డ్ కమిటీకి బదిలీ చేయాలని సుప్రీంకోర్టు (రాబజూతీవఎవ జశీబతీ) ఆదేశించింది. అదేవిధంగా నిర్దిష్ట వ్యవధిలో మధ్యంతర నివేదికలను సమర్పించాలని కమిటీకి సూచించింది.

నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నాటి జంతర్‌మంతర్ ప్రదర్శనల్లో నిరసనకారులకు వ్యతిరేకంగా పోలీసు సిబ్బంది పెల్లెట్ గన్‌లు ప్రయోగించడం, ముందస్తు హెచ్చరికలు లేకుండా బాష్పవాయువు ప్రయోగించడం వంటి దౌర్జన్యకర, హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు 18న సర్వోన్నత న్యాయస్థానం జారీచేసిన ఆదేశాల మేరకు.. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్.సుభాష్‌రెడ్డి సారథ్యంలో హైపవర్డ్ విచారణ కమిటీ ఏర్పాటైంది. బాధితులు సాధారణ పౌరులైనా, పోలీసు సిబ్బంది అయినా ఫిర్యాదు చేయడానికి అవకాశం కల్పించింది.

చంద్రబాబుపై కేసులు.. సీబీఐ విచారణ పిల్‌పై హైకోర్టులో వాడివేడి వాదనలు

- మొదటి పేజీ తరువాయి

తదుపరి విచారణను నవంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది.2024లో రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత కొట్టి బాలగంగాధర తిలక్ ఈ పిల్ దాఖలు చేశారు. రాష్ట్రంలో అధికార మార్పిడి కారణంగా చంద్రబాబుపై నమోదైన కేసుల దర్యాప్తు నీరుగారిపోయే ప్రమాదం ఉందని, వాటిని పూర్తిగా మూసివేసే అవకాశం ఉందని పిటిషనర్ తన పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పిల్ విచారణలో ఉండగానే పలు కేసులను “వాస్తవ దోషాలు”గా (ఎఱఘ్ఘుఎవం శీట ట్ఘుఖ్) పరిగణించి సీఐడీ మూసివేయడాన్ని పిటిషనర్ సవాలు చేశారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూముల బదలాయింపు, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ టెండర్లలో అవకతవకలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ, ఎక్సైజ్ పాలసీ నిర్ణయాలు, ఉచిత ఇసుక విధానం రూపకల్పన వంటి కీలకమైన కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరారు. దర్యాప్తు సమయంలో స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను సంబంధిత వ్యక్తులకు తిరిగి ఇవ్వకుండా విజయవాడ ఏసీబీ కోర్టును ఆదేశించాలని కోరుతూ ఒక మధ్యంతర పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు.పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది రంజిత్ వాదనలు వినిపిస్తూ, ఈ కేసుల్లో ఫిర్యాదుదారులుగా ఉన్నది ప్రభుత్వ అధికారులేనని, ప్రస్తుతం చంద్రబాబు అధికారంలో ఉండటంతో వారు కేసుల మూసివేత నివేదికలను సవాలు చేయడానికి ముందుకు రావడం లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో కేసులపై స్వతంత్ర దర్యాప్తు జరిగేలా చూడాలని కోర్టు జోక్యాన్ని కోరడం తప్ప పిటిషనర్‌కు మరో మార్గం లేదని ఆయన వాదించారు. కేసు స్టేటస్ చార్ట్ ప్రకారం, ఇప్పటికే పలు కేసుల్లో సీఐడీ క్లోజర్ రిపోర్టులు దాఖలు చేయగా, వాటిని కోర్టులు ఆమోదించాయని తెలిపారు.

అసైన్డ్ భూముల కేసులో ఒక ఫిర్యాదుదారు, కేసు మూసివేతకు నిరభ్యంతర పత్రం (చీూజ) ఇవ్వాలని సీఐడీ-సిట్ అధికారులు తనపై ఒత్తిడి తెచ్చారని ఆరోపిస్తూ నిరసన పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. పరిస్థితులను బట్టి దర్యాప్తును ఆదేశించే అధికారం రాజ్యాంగబద్ధమైన కోర్టుగా హైకోర్టుకు ఉందని, నిర్దోషిగా తేలిన తర్వాత కూడా లేదా నిష్పాక్షిక విచారణ కోసం కేసును సీబీఐకి బదిలీ చేయవచ్చని వాదించారు.గత నెల విచారణ సందర్భంగా ప్రభుత్వం, సీఐడీ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ మరోసారి వాదనలు వినిపించారు. ఈ పిల్‌ను కొట్టివేయాలని కోరారు. చంద్రబాబుపై నమోదైన కేసుల్లో తగిన ఆధారాలు లభించలేదని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విజయవాడ ఏసీబీ కోర్టులో తుది నివేదికలు దాఖలు చేసిందని ఆయన తెలిపారు. ఆ నివేదికలను పరిశీలించిన ఏసీబీ కోర్టు కేసులను మూసివేయాలని ఆదేశించిందని హైకోర్టుకు వివరించారు. ఈ కేసుల మూసివేతను సవాలు చేస్తూ కొందరు వ్యక్తులు ఇప్పటికే హైకోర్టులో రివిజన్ పిటిషన్లు దాఖలు చేశారని తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో, ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో విచారించడానికి ఇక ఏమీ మిగలలేదని, కాబట్టి ఈ పిల్‌ను నిరర్థకమైనదిగా పరిగణించి కొట్టివేయాలని రోహత్గీ వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తదుపరి విచారణను వాయిదా వేసింది.

పోలింగ్‌తో పనేలేదు..

కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి రాజ్యసభ ఎన్నిక ఏకగ్రీవం

- మొదటి పేజీ తరువాయి

సింగ్ పూరి యూనానిమస్‌గా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి గురువారం (నవంబర్ 5) ప్రకటించారు. కేంద్ర మంత్రి ఎల్. మురుగన్ తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. మధ్యప్రదేశ్‌లో ఖాళీ అయిన రాజ్య సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. నవంబర్ 12న ఎన్నిక జరగనుండగా.. నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 5 చివరి తేదీ. బీజేపీ తరుఫున కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేశారు.

బీజేపీవార్తల విశ్లేషణ

స్క్రూటినీలో సాంకేతిక లోపాల కారణంగా స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో హర్దీప్ సింగ్ పూరి ఒక్కరే పోటీలో నిలిచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి గురువారం (నవంబర్ 5) హర్దీప్ సింగ్ పూరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. పూరి అందుబాటులో లేకపోవడంతో ఆయన తరుఫున బీజేపీ మధ్యప్రదేశ్ అధ్యక్షుడు హేమంత్ ఖండేల్వాల్ అసెంబ్లీ ప్రాంగణంలో రిటర్నింగ్ ఆఫీసర్ నుంచి ఎన్నికల సర్టిఫికేట్‌ను అందుకున్నారు. 2030, ఏప్రిల్ 2 వరకు హర్దీప్ సింగ్ పూరి ఈ పదవిలో కొనసాగనున్నారు. 2026, నవంబర్?లో ఉత్తరప్రదేశ్ నుంచి పూరి రాజ్య సభ సభ్యత్వం ముగిసిన విషయం తెలిసిందే. యూపీ నుంచి బీజేపీ మరోసారి ఆయనకు టికెట్ ఇవ్వలేదు. ఈ క్రమంలోనే మధ్యప్రదేశ్ నుంచి పూరికి అవకాశం కల్పించింది. రాజ్య సభకు తిరిగి ఎన్నిక కావడంతో హర్దీప్ సింగ్ పూరి మంత్రి పదవికి ఎలాంటి ముప్పు లేదు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు..

కూటమిపై జగన్ ఫైర్

- మొదటి పేజీ తరువాయి

ఇస్తున్నారని ఆరోపించారు.

“పారదర్శకంగా ఎన్నికలు జరిగితే అడ్రస్ గల్లంతవుతుందని కూటమి నేతలు భయపడుతున్నారు. ఎన్నికలకు వెళ్లే ధైర్యం లేక ఏకంగా ఎన్నికలనే హైజాక్ చేశారు. అనేకచోట్ల నామినేషన్లు వేయకుండానే అడ్డుకున్నారు. ఒకవేళ వేసినా.. పరిశీలన పేరుతో తిరస్కరించారు. మా పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల్ని అక్రమంగా అరెస్టు చేశారు. పోలింగ్ ఏజెంట్లను బూత్‌ల్లోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. పోలీసులతో కలిసి తెదేపా నేతలు రౌడీయిజం చేశారు. బూత్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు పెట్టాలని కోర్టు చెప్పినా అధికారులు వినిపించుకోలేదు” అని జగన్ అన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ అంధ్ర
ఏన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

పెద్దకాకానిలో ఓటుహక్కువినియోగించుకున్న సినీ దర్శకుడు బోయపాటి శ్రీను

గుంటూరు, పెన్ పవర్, నవంబర్, 5,

పెద్దకాకాని హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పెద్దకాకాని హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఉదయం నుంచే ఓటర్లు భారీగాతరలివస్తుండగా,ఈ క్రమంలో సినీ దర్శకుడు బోయపాటి శ్రీను తన ఓటు



వేసేందుకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. క్యూలో ఉన్న ఓటర్లతో ఎంతో కలుపుగోలుగా మాట్లాడుతూ,అందరినీ పేరు పేరున పలకరించారు. అనంతరం ఆయన తన ఓటును విజయవంతంగా వేసి బయటకు వచ్చారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూవిధిగాతమఓటుహక్కునువినియోగించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి
ఎమ్మెల్యే డా. బూర్లరామాంజనేయులు

గుంటూరు, పెన్ పవర్, నవంబర్, 5,

ప్రత్తిపాడు నియోజకవర్గం , గుంటూరు రూరల్ మండలం, వెంగళాయపాలెం గ్రామంలో స్కూల్ నందు జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా గౌరవ ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు గారు వారి సతీమణి శ్రీమతి బూర్ల జయమ్మ గారితో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈసందర్భంగాశాసనసభ్యులు వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని, ప్రజాస్వామ్య పటిష్టతకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎమ్మెల్యే రామాంజనేయులు గారు పిలుపునిస్తూ, నియోజకవర్గంలో పోలింగ్ సరళి సక్రమంగా జరుగుతుందని, రెండున్నరేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఎన్నికల్లో కూటమి



అభ్యర్థులు ఘన విజయంసాధించబోతున్నారని అన్నారు.

వైసీపీ కుట్రలు.. ఈసీకి ఆధారాలతో ఫిర్యాదు చేశాం
ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నజీర్ అహ్మద్, బుచ్చిరాంప్రసాద్

గుంటూరు, పెన్ పవర్, నవంబర్, 5

రాష్ట్రవ్యాప్తంగాజరుగుతున్నఎంపీటీసీ, జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని తగ్గించేందుకువైఎస్సార్సీపీనేతలుదౌర్జన్యాలకు పాల్పడుతున్నారని కూటమి ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నజీర్ అహ్మద్, బుచ్చిరాంప్రసాద్ ఆరోపించారు.

ఈ మేరకు వారు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయానికివిచ్చేసి, ఎన్నికల కమిషనర్‌తో పాటుఐజీని కలిసి వైసీపీ నేతల అరాచకాలపై పక్కా ఆధారాలతో కూడిన ఫిర్యాదును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ.ఇటీవల జరిగిన మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీపీకిఘోరపరాభవాన్నిమిగిల్చి,కూటమిప్రభుత్వానికేసంపూర్ణమద్దతుప్రకటించారని , ఆ ఓటమిని జీర్ణించుకోలేక, ప్రస్తుత పరిషత్ ఎన్నికల్లోకూడాపరాజయంఖాయమనితేలిపోవడంతోఓటర్లనుభయభ్రాంతులకు గురిచేసిఓటింగ్‌శాతాన్నితగ్గించడమేలక్ష్యంగా వైసీపీవ్యవహరిస్తోందనిమండిపడ్డారు.ముఖ్యంగాచీరాల,సత్తెనపల్లితోపాటువైఎస్‌జగన్మోహన్‌రెడ్డిసొంతనియోజకవర్గమైన పులివెందులలో వైసీపీ నేతలు మూకలను రప్పించి అలజడి సృష్టిస్తున్నారని,టీడీపీకార్యకర్తలపైభౌతికదాడులకుపాల్పడుతూపరిస్థితులనుఅశాంతియుతంగామారుస్తున్నారని ఆధారాలతో సహా ఈసీకి



వివరించినట్లు తెలిపారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏకగ్రీవాల పేరిట దౌర్జన్యాలు చేసి, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఒక్కటి కూడా ఏకగ్రీవం కాకుండాచూడాలనిజగన్ మాట్లాడటంఆయనద్వంద్వనీతికి నిదర్శనమని ధ్వజమెత్తారు.కనీసంతనఓటుహక్కునువిని యోగించుకోకుండా ప్రజలను గాలికొదిలేసిన జగన్‌కు ప్రజాస్వామ్యంపై గౌరవం లేదని, పులివెందులచేజారిపోవడంతోఆపార్టీనాయకత్వానికిమతిభ్రమించిందనిఎద్దేవాచేశారు.ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు ఆదేశాలమేరకుపార్టీలకుఅతీతంగాప్రశాంతవాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తాము కట్టుబడిఉన్నామనిస్పష్టంచేశారు.అరాచకాలకుపాల్పడేవారిపైచట్టపరంగాతీవ్ర పరిణామాలుఉంటాయన్నస్పష్టమైనహెచ్చరికను మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తాముఈసీనికోరగా,అధికారులుసానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారనివెల్లడించారు.అభివృద్ధి,సంక్షేమాన్నిసమపాళ్లలో అందిస్తున్న కూటమి ప్రభుత్వం పక్షానే ప్రజలు ఉన్నారని, వైసీపీ ఎన్ని అగాయిత్యాలకు ఒడిగట్టినా అంతిమంగా ప్రజాస్వామ్యమే గెలుస్తుందని ఎమ్మెల్యే గళ్లా మాధవి ధీమా వ్యక్తం చేశారు.

జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

గుంటూరు, పెన్ పవర్,నవంబరు 5 :

జెడ్.పీ.టీ.సీ, ఎం.పీ.టీ.సీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో ప్రశాంతంగా జరుగుతోందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. గురువారం గుంటూరు రూరల్ మండలం లాలు పురం గ్రామంలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఓటర్లతోను, పోలింగ్ సిబ్బందితోనుస్వయంగామాట్లాడివివరాలుతెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతోందని చెప్పారు. ఉదయం 9 గంటల నాటికి 6.02 శాతం,



11 గంటల నాటికి 23 శాతం నమోదు అయిందని తెలిపారు. జిల్లాలో 724 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. 13 జడ్పిటిసి స్థానాలకు 193 ఎంపీటీసీ స్థానాలకు పోటీ జరుగుతోందని వివరించారు. ఓటర్లందరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి బందోబస్తు, వసతులు కల్పించామని అన్నారు.
ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ తాసిల్దార్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో ప్రశాంతంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

విజయవాడ, పెన్ పవర్, నవంబర్, 5,

ఎన్టీఆర్ జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోంది. ఉదయం 7 గంటల నుంచే జిల్లావ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది.ఈ సందర్భంగా నున్న మండలం బోడపాడు ఆర్సీఎం స్కూల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న ఓటింగ్ శాతాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లతో నేరుగా మాట్లాడి పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు.జిల్లాలో మొత్తం 992 పోలింగ్ కేంద్రాల్లో 5,200 మందికి పైగా సిబ్బందితో ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశారు. 496 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, సీసీటీవీల ద్వారా కమాండ్



కంట్రోల్ రూమ్ నుంచి నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి జిల్లాలో 40.64 శాతం పోలింగ్ నమోదైంది. పెద్ద సంఖ్యలో ఓటర్లు క్యూలైన్లలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. గ్రామాల అభివృద్ధిని కాంక్షిస్తూ దూర ప్రాంతాల నుంచి సైతం ప్రజలు తరలివచ్చి ఓటు వేస్తున్నారు.జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతోంది. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. పోలింగ్ సమయం ముగిసే వేళ క్యూలైన్లలో ఉన్న ఓటర్లకు టోకెన్లు అందించి ఓటు వేసేందుకు అవకాశం కల్పించనున్నారు.అర్హులైన ఓటర్లందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ పోలింగ్ సజావుగా సాగేందుకు సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

జమైలవరం మండలం అనంతవరంలో ఓటు హక్కు వినియోగానికి ఓటర్ల ఉత్సాహం

విజయవాడ, పెన్ పవర్, నవంబర్, 5,

మైలవరంమండలం పొందుగుల గ్రామ పంచాయతీపరిధిలోని అనంతవరం పోలింగ్ కేంద్రంవద్దఓటుహక్కునువినియోగించుకునేందుకుఓటర్లుఉత్సాహంతరలివచ్చారు .ప్రజాస్వామ్యఎన్నికలప్రక్రియలోభాగస్వాములవుతూతమఓటుహక్కునువినియోగించుకునేందుకు మహిళలు, పురుషులు పెద్ద



సంఖ్యలోపోలింగ్‌కేంద్రానికిచేరుకున్నారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రం వద్ద సందడి వాతావరణంనెలకొంది.ప్రజాస్వామ్యంలో ఓటువిలువనుచాటుతూయువత,మహిళలు, వృద్ధులుసైతంఉత్సాహంగాతమఓటుహక్కునువినియోగించుకున్నారు.ప్రశాంతవాతావరణంలోకొనసాగుతున్నపోలింగ్‌ప్రక్రియలో ఓటర్లు చురుగ్గా పాల్గొంటున్నారు.

బుర్రిపాలెంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కేంద్ర సహాయ మంత్రిపెమ్మసాని

గుంటూరు, పెన్ పవర్, నవంబర్, 5,

బుర్రిపాలెంముసాస్‌తుఫాన్ ప్రభావంతో పంటనష్టపోయిన ప్రాంతాల పరిశీలనలో భాగంగా గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో పర్యటించారు.తుఫాన్‌ప్రభావంతోదెబ్బతిన్నపంటలనుక్షేత్రస్థాయిలోపరిశీలించి,నష్ట పోయిన పంటల వివరాలను రైతులను అడిగితెలుసుకున్నారు.
ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న పెమ్మసాని, పంట నష్టానికి సంబంధించిన వివరాలను



అధికారులను అడిగి తెలుసుకున్నారు. నష్టాన్నిసమగ్రంగాఅంచనావేసి,ప్రభుత్వానికి నివేదిక అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలనిసూచించారు.
తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు



అండగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

దీపావళి క్రాకర్స్ విక్రయాలకు జిఎంసి సింగిల్ విండో అనుమతి తప్పనిసరి...కమిషనర్ మయూర్ అశోక్

గుంటూరు, పెన్ పవర్, నవంబర్, 5,

దీపావళిపండుగను(ప్రజలందరూసురక్షితమైన వాతావరణంలో జరుపుకునేలా నగరంలో ప్రమాద రహితంగా బాణాసంచా (క్రాకర్స్) షాపులను ఏర్పాటు చేసుకోవడానికి గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని సింగిల్ విండో కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ వ్యాపారస్తులకు తెలిపారు. గురువారం గుంటూరునగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో సిటి ప్లానర్ డి.రాంబాబు, డిఎఫ్ఓ ఎం.శ్రీనివాసరెడ్డి, ఏడిఎఫ్ఓ కృష్ణారెడ్డిలతో కలిసి నగరంలో దీపావళి క్రాకర్స్ విక్రయ షాపుల ఏర్పాటు, తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ప్రత్యేక సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అనుమతించిన నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే తాత్కాలిక బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేయాలన్నారు.



ఫైర్ ఎన్ఓసి, ట్రాఫిక్ పోలీస్ అనుమతి, జిఎస్టీ చెల్లించిన రశీదు, స్థల యజమాని అంగీకార పత్రం, రెవెన్యూ అనుమతి పత్రాలను జత చేస్తూ, జిఎంసిలోని సింగిల్ విండో కౌంటర్ లో దరఖాస్తు చేయాలని, వాటిని పరిశీలించి, అనుమతి మంజూరు చేస్తామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నివాస ప్రాంతాలలో గానీ, ముందస్తు అనుమతి లేకుండా గానీ అనధికారికంగా షాపులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి దుకాణం వద్ద అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా తగినంత నీరు, ఇసుక బకెట్లు మరియు అగ్నిమాపక పరికరాలనుతప్పనిసరిగాఅందుబాటులోఉంచుకోవాలని, అలాగే విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా విద్యుత్ వైరింగ్ విషయంలో అత్యంత జాగ్రత్తలు వహించాలని స్పష్టం చేశారు.బాణాసంచా విక్రయ కేంద్రాల వద్ద కొనుగోలుదారుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాటుపైట్రాఫిక్‌పోలీసులతోసమన్వయంచేసుకోవాలన్నారు. వ్యాపారస్తులందరూ అధికారుల సూచనలను పాటిస్తూ, సురక్షితమైన పద్ధతుల్లో వ్యాపారాలు నిర్వహించి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి సహకరించాలన్నారు.

బుర్రిపాలెంలో ఓటు హక్కు వినియోగించుకున్న కేంద్ర మంత్రి పెమ్మసాని



గుంటూరు, పెన్ పవర్, నవంబర్, 5,

ప్రజాస్వామ్యంలోఓటుహక్కుఅత్యంతవిలువైనదిప్రతిఒక్కరూబాధ్యతగా తమఓటుహక్కునువినియోగించుకోవాలిఓటువేయడంద్వారా ప్రజాస్వామ్యహక్కులనుకాపాడుకోవాలి
తెనాలి:రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తన స్వగ్రామమైన బుర్రిపాలెంలోగురువారంతనఓటుహక్కునువినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన సొంత గ్రామానికి వచ్చి, ఇక్కడే తన ఓటు హక్కును వినియోగించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు.ఎన్నికలు ఏ స్థాయిలో జరిగినా ప్రజల భాగస్వామ్యమే ప్రజాస్వామ్యానికి అసలైన బలమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజాప్రతినిధుల ఎంపికలో స్థానిక సంస్థల ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రజలందరూ ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను, తమ హక్కులను కాపాడుకోవాలని ఆకాంక్షించారు.

నేడు చీరాల మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

ఉదయం 7 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం.. అన్ని ఏర్పాట్లు పూర్తి

చీరాల, నవంబర్ 5, (పెన్ పవర్) :

వాయిదా పడిన చీరాల మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఈ నెల 6వ తేదీ శుక్రవారం నిర్వహించేందుకు పురపాలక సంఘం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చీరాల మండలం రామాపురంలోని చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది.
కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలతో పాటు భద్రతా చర్యలను పూర్తిచేశారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణలో ఏర్పాట్లన్నీ సిద్ధం చేశారు.
రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలోనిర్వహించేందుకుచర్యలుతీసుకున్నారు .మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి పోటీ చేసిన అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు, వారి తరపున నియమితులైన కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కౌంటింగ్ కేంద్రానికి హాజరుకావాలని అధికారులు సూచించారు. ప్రతి ఒక్కరూ తమకు జారీ చేసిన గుర్తింపు కార్డులను



తప్పనిసరిగా వెంట తీసుకురావాలని స్పష్టం చేశారు. అనుమతి పొందిన వ్యక్తులకు మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశం ఉంటుందని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అభ్యర్థులు, ఏజెంట్లు తప్పనిసరిగా పాటించాలని చీరాల పురపాలక సంఘం కమిషనర్, అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ వెల్లడించారు.

జగన్మోహన్ రెడ్డి దౌర్జన్యాలు ఇక సాగవు.. హత్యా రాజకీయాలకు చరమగీతం రాచకొండ లక్ష్మయ్య ఘాటు వ్యాఖ్యలు

పెన్ పవర్, నవంబర్ 05:

గుంటూరు: 69వ డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతిని టీడీపీ గుంటూరు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హత్యా రాజకీయాలు, దౌర్జన్యాలు ఇక సాగవని హెచ్చరించారు. పోలీసు అధికారులు నిబంధనల ప్రకారం స్వేచ్ఛగా విధులు నిర్వహిస్తే రాజకీయ దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు.ఇటీవల కడప జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోలీసులు కఠినంగా వ్యవహరించడంతో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. పులివెందులలో గతంలో భయంతో ఓటు వేయలేని ప్రజలు సైతం ఇప్పుడు ధైర్యంగా ఓట్లు వేయడం ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు.



ప్రజల ఓటు హక్కును అడ్డుకునే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రాచకొండ లక్ష్మయ్య స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మల్లంపూడి శ్రీనివాసరావు, కస్తూరి సైదులు, పొదిలి రమేష్, కోకా బాలాజీ, మొహమ్మద్ రఫీ, కోటపాటి ప్రభాకర్, రాయవరపు బాబురావు, గాజుల రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని నిలబెట్టాలి ప్రజలతో ప్రతిక్షణం మమేకమవ్వాలి జనసేన జిల్లా నేత కిలారి రోశయ్య



పెన్ పవర్, నవంబర్ 05:

నవతరం నాయకత్వాన్ని సమాజానికి అందించేందుకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జెన్ జీ తరానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని జిల్లా జనసేన నేత కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలిచిన ప్రతీ ఒక్కరూ పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని నిలబెట్టాలని అయన అభిలాషించారు . 30 వ డివిజన్ నుంచి కార్పొరేటర్ గా గెలిచిన ఆళ్ళ శిరీష దంపతులను అయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిలారి రోశయ్య మాట్లాడుతూ “30 వ డివిజన్ లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీకి ఓటు వేసి భారీ మెజారిటీ ఇచ్చారు. శిరీష గెలుపు జనసేనకే కాదు పవన్ కళ్యాణ్ ఆశయాలకు దక్కిన గెలుపు, ఈ గెలుపు రానున్న రోజుల్లో పార్టీకి మరింత బలం ఇస్తుంది” అని రోశయ్య అన్నారు.

శిరీష మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచిన కూటమి నేతలకు ధన్యవాదాలు తెలియచేసారు.

కార్యక్రమంలో జనసేన నేతలు చందు సాంబశివరావు , పాకనాటి రమాదేవి , మామిడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల ఐఎంఏ నూతన కార్యవర్గానికి అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





పెన్ పవర్, నవంబర్ 05:

జగిత్యాల పట్టణంలోని ఏబీ కన్వెన్షన్‌లో నిర్వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ నూతన కార్యవర్గ ఇన్‌స్టాలేషన్ సెర్మనీ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఐఎంఏ కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. వైద్య రంగంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జంగిలి శశికాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింత రమేష్, కోశాధికారి డాక్టర్ వాసాల శ్రీధర్, డా.హేమంత్,డా.ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి డా.సుధీర్,ఐఎంఏసభ్యులు, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల పట్టణానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

పెన్ పవర్, నవంబర్ 05:

జగిత్యాల జిల్లా కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన 4 గురు లబ్ధిదారులకు

షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన 4 లక్షల రూపాయల విలువ గల చెక్కులను, అలాగే స్వయ శక్తి ఉపాధి కొరకు ముగ్గురు లబ్ధిదారులకు సీఎం సహాయనిది ద్వారా మంజూరైన 1,50,000 వేల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

ఈ కార్యక్రమంలోసమిండ్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తటల్వాయ్ సర్పంచ్ అకుల మల్లేశం పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు



జగిత్యాలలో టీవీఎస్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



పెన్ పవర్, నవంబర్ 05:

జగిత్యాల పట్టణంలో కరీంనగర్ రోడ్డులో టీవీఎస్ షో రూమ్ ఎదురుగా శివం గ్రేట్ స్లీప్ స్టోర్ ఫర్నిచర్ షాప్ ను ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

తర్వాత జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన ఇరిశెట్టి తిరుపతి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై గ్రామానికి చెందిన శీలం తిరుపతి కూతురు అనారోగ్యంతో ఉండగా వారి పరమర్శించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణంలో కరీంనగర్ రోడ్డులో టీవీఎస్ షో రూమ్ ఎదురుగా శివం గ్రేట్ స్లీప్ స్టోర్ ఫర్నిచర్ షాప్ ను ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, పాక్స్ చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు,కౌన్సిలర్ లు ప్రశాంత్ రావు, దయల చంద్రకళ శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,మాజీ ఎంపీపీ మహేష్,మాజీ సర్పంచ్ నరేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేటలో విద్యుత్ పునరుద్ధరణ పనులను పరిశీలించిన విద్యుత్ శాఖ సీఎండీ పుల్లారెడ్డి

పెన్ పవర్, నవంబర్ 05:

తుఫాన్ మరియు భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణ పనులను పరిశీలించేందుకు విద్యుత్ శాఖ సీఎండీ పుల్లారెడ్డి చిలకలూరిపేటపట్టణంలోక్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో భారీ వృక్షాలు విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లపై కూలిపోవడంతో చిలకలూరిపేట డివిజన్ పరిధిలో తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఇప్పటికే నిన్నటి నుంచి సిబ్బంది నిరంతరాయంగా శ్రమిస్తూ తాగునీటి సరఫరా వంటి అత్యవసర విభాగాలకు విద్యుత్‌ను పునరుద్ధరించారని తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో 25 బృందాలుగా దాదాపు 250



మంది సిబ్బంది పోల్ డ్రిల్లింగ్ మెషిన్లు, క్రేన్లు, పవర్ సాలతో యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్నారని వివరించారు.రెండు సబ్‌స్టేషన్ల పరిధిలో వర్షపు నీరు నిలవడంతో పనులకు కొంత ఆటంకం కలిగిందని, అయితే మెటీరియల్ కొరత ఏమాత్రం లేదని పేర్కొన్నారు. గురువారం రాత్రి లోపు చిలకలూరిపేట పట్టణంతో పాటు మిగిలిన 10 నుంచి 15 గ్రామాలకు పూర్తిగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. ఒంగోలు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వేల సంఖ్యలో విద్యుత్ స్తంభాలు నేలమట్టం కావడంతో దాదాపు 2,000 మంది సిబ్బంది రంగంలోకి దిగి రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రకృతి విపత్తు వల్ల ఏర్పడిన ఈ అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పనులు పూర్తయ్యేంతవరకు ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

మురసు ప్రభావంతో అస్తవ్యస్తమైన చిలకలూరిపేటకు పూర్వ వైభవం : ప్రత్తిపాటి



పెన్ పవర్, నవంబర్ 05:

మురసు విధ్వంసంతో అస్తవ్యస్తమైన చిలకలూరిపేట నియోజకవర్గ పునర్నిర్మాణం, పూర్వ వైభవమే లక్ష్యంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తీవ్ర కృషి చేస్తున్నారు. అన్ని శాఖల అధికారులతో స్వయంగా మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చిస్తూ గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తాను చెప్పిన పనులన్నీ ఎంతవరకు పూర్తి అయ్యాయో తెలుసుకుంటూ ఆయనక్షణం తీరిక లేకుండా గడిపారు.

విద్యుత్ సరఫరా, రోడ్ల పునరుద్ధరణ, డ్రైనేజీ ల్లోని పూడిక తొలగింపు, చెరువులకు పడిన గండ్లు పూడ్చివేత, వాగుల ఉధృతికి దెబ్బతిన్న మార్గాలను బాగుచేయించడం, ఎక్కడికక్కడ విరిగిపడిన చెట్లు తొలగించడం, పారిశుధ్య నిర్వహణ వంటి ప్రతి సమస్యను ఎమ్మెల్యే స్వయంగా అధికారుల్ని అడిగి తెలుసుకుంటూ పనుల పురోగతిని తెలుసుకున్నారు. మొత్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా 75శాతం వరకు అన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయని ఆయన స్పష్టం చేశారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో వరద నీరు నిల్వ ఉండటం బురద మేటలు ఉన్నందున పనులు ఆలస్యం అయినట్లు చెప్పారు.. ఎన్నడూ చూడని ప్రకృతి విపత్తు వల్ల ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులు అయ్యారని, వారికి అండగా నిలిచేందుకు అన్ని వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. (శుక్రవారం) మధ్యాహ్నానికి తుఫాను ప్రభావ నష్టాన్ని పూర్తిగా తొలగిస్తామని ఆయన గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితిని ప్రజలు అర్థం చేసుకున్నారని, అధికారులకు సహకరిస్తూ వ్యవస్థల పునరుద్ధరణకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ముంబాయి ఆంధ్ర మహాసభ-అధ్యక్షుడిగా మాదిరెడ్డి కొండారెడ్డి,చరిత్రలో ‘మన ప్రగతి’ సరికొత్త రికార్డు!22 స్థానాలూ క్లీన్ స్వీప్.- 54 మంది పోటీలో ప్యానెల్ అభ్యర్థులందరికీ విజయం ప్రధాన కార్యదర్శిగా యాపురం వెంకటేశ్వర్.. కోశాధికారిగా తాళ్ల నరేష్

పెన్ పవర్, నవంబర్ 05:

ముంబై దాదర్‌లోని ప్రతిష్ఠాత్మక తెలుగు సంస్థ బొంబాయి ఆంధ్ర మహాసభ జింఖానా ఎన్నికల్లో ‘మన ప్రగతి ప్యానెల్’ చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 22 స్థానాలకు పోటీ చేసిన ఈ ప్యానెల్ అభ్యర్థులందరూ విజయం సాధించి క్లీన్ స్వీప్ చేశారు.

“ స్వాతంత్ర్యం రాకముందు ప్రారంభించిన ఈ ఆంధ్ర మహాసభను 1928లో బొంబాయి మున్సిపల్ కమిషనర్ సోమంచి యాగన్న శాస్త్రి మన తెలుగు భాషను మరియు కల్చర్ను కాపాడుతూ అభివృద్ధి చేస్తూ అప్పటినుండి ఇప్పటివరకు తెలుగువారిని ఒకే చోట నిలిపిన కమిషనర్ యాగన్నకు శాస్త్రి కి తెలుగువారు ఎంతో రుణపడి ఉన్నారు అని మాజీ కల్చరల్ ఉపాధ్యక్షులు గట్టు నరసయ్య అన్నారు”

మహాసభ ఎన్నికల చరిత్రలో ఒకే ప్యానెల్‌కు చెందిన అభ్యర్థులంతా అన్ని స్థానాల్లో గెలుపొందడం ఇదే తొలిసారి కావడంతో ఈ ఫలితాలు సరికొత్త రికార్డుగా నిలిచాయి. మొత్తం 54 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, ప్రతి స్థానంలోనూ మన ప్రగతి ప్యానెల్ అభ్యర్థులే విజయం సాధించడం విశేషం.

“కొండారెడ్డికి 473 ఓట్ల భారీ మెజారిటీ”

473 ఓట్ల భారీ మెజారిటీతో అధ్యక్షుడి గెలుపు.. 1,067 ఓట్లతో డాక్టర్ గుజ్జేటి కృపేందర్‌కు అత్యధిక ఓట్లు

1,585 మంది సభ్యుల ఓటు హక్కు వినియోగం.. తెల్లవారుజామున వెలువడిన ఫలితాలు

అధ్యక్ష పదవికి పోటీ చేసిన మాదిరెడ్డి కొండారెడ్డి 1,004 ఓట్లు సాధించి, తన సమీప ప్రత్యర్థి సంకు సుధాకర్‌పై రికార్డ్ స్థాయి 473 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. సంకు సుధాకర్‌కు కేవలం 531 ఓట్లు లభించాయి. ప్రధాన కార్యదర్శి పదవికి యాపురం వెంకటేశ్వర్ 999 ఓట్లు సాధించి, బింగి సత్యనారాయణపై 529 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు బింగి సత్యనారాయణకు 470 ఓట్లు వచ్చాయి. కోశాధికారి పదవికి తాళ్ల నరేష్ 755 ఓట్లు సాధించి, ఓసమీప ప్రత్యర్థి గజంగి వెంకటేశ్వర్ మల్లయ్యపై 103 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు గాజేంగి వెంకటేశ్వర్‌కు 652 ఓట్లు లభించాయి.

“అత్యధిక ఓట్లు సాధించిన ఐదుగురు వీరే”

ఈ ఎన్నికల్లో డాక్టర్ గుజ్జేటి కృపేందర్ అత్యధికంగా 1,067 ఓట్లు సాధించి 54 మంది అభ్యర్థుల్లో అగ్రస్థానంలో నిలిచారు. డాక్టర్ అల్లె సంజయ్ 1,026



ఓట్లతో రెండో స్థానంలో, వాసాల శ్రీహరి (వంశీ) 1,015 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. అధ్యక్షుడిగా ఎన్నికైన మాదిరెడ్డి కొండారెడ్డి 1,004 ఓట్లు సాధించగా, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన యాపురం వెంకటేశ్వర్ 999 ఓట్లు పొందారు.

“ ఆంధ్ర మహాసభ ఎన్నికల్లో 22 స్థానాల్లో విజేతలు వీరే”

ట్రస్టీలుగా వాసాల శ్రీహరి (వంశీ), నడిమెట్ల ఎల్లప్ప, రాపెల్లి పరమేశ్వర్, శెకెల్లి రాములు ఎన్నికయ్యారు. వీరిలో వాసాల శ్రీహరికి 1,015 ఓట్లు, నడిమెట్ల ఎల్లప్పకు 917, రాపెల్లి పరమేశ్వర్‌కు 899, శెకెల్లి రాములుకు 706 ఓట్లు లభించాయి.

ఉపాధ్యక్షులుగా కుచన బాలకిషన్ (785), భోగ సదానంద్ (నందు) (847), డాక్టర్ అల్లె సంజయ్ (1,026) విజయం సాధించారు.

సంయుక్త కార్యదర్శులుగా జక్కని శ్రీనివాస్ (780), తాటికొండ మోతిరాం (792), డాక్టర్ గుజ్జేటి కృపేందర్ (1,067) ఎన్నికయ్యారు.

కార్యవర్గ సభ్యులుగా అలిచెట్టి జనార్ధన్ (620), అల్లె శ్రీనివాస్ (749), అరవ ప్రత్యూష (772), అరుట్ల మల్లయ్య (561), చాపా ముకేష్ (914), చిలివేరి చంద్రశేఖర్ (877), ఎక్కలదేవి గణేష్ (804), పొన్న శ్రీనివాసులు (692), సుంక ప్రభాకర్ (618) విజయం సాధించారు.

“ఆంధ్ర మహాసభలో 1585 మంది సభ్యుల ఓటు హక్కు వినియోగం”

ఈ ఎన్నికల్లో మొత్తం 1,585 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత ఎన్నికల్లో 1,282 మంది ఓటు వేయగా, ఈసారి 303 ఓట్లు అధికంగా నమోదయ్యాయి. ముంబైతోపాటు థానే, భివాండీ, నవీముంబై, పన్వేల్ తదితర ప్రాంతాలకు చెందిన సభ్యులు పోలింగ్‌లో పాల్గొన్నారు.

నవంబరు 1న ఆదివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన పోలింగ్ తొలుత మందకొడిగా సాగినా, మధ్యాహ్నం తర్వాత ఊపందుకుంది. మధ్యాహ్నం 2 గంటల వరకు 397 మంది, సాయంత్రం 4 గంటల వరకు 1,064 మంది ఓటు వేశారు. సాయంత్రం 5.30 గంటల సమయంలోనూ ఓటర్ల రద్దీ కొనసాగింది. అప్పటికే క్యూలో ఉన్నవారికి అవకాశం కల్పించేందుకు అధికారులు గేట్లు మూసివేశారు. క్యూలో ఉన్న చివరి ఓటరు కూడా ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం సాయంత్రం 6.45 గంటలకు పోలింగ్ ముగిసింది.

“క్షణక్షణం ఉత్కంఠ.. తెల్లవారుజామున ఫలితాలు”

పోలింగ్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. రాత్రంతా కొనసాగిన లెక్కింపు ప్రక్రియలో క్షణక్షణం ఉత్కంఠ నెలకొంది. తొలుత కార్యవర్గ సభ్యుల ఫలితాలు ప్రకటించగా, అనంతరం ట్రస్టీలు, ఇతర పదవుల ఫలితాలు వెలువడ్డాయి. చివరగా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పదవుల ఫలితాల కోసం అభ్యర్థులు, మద్దతుదారులు ఆసక్తిగా ఎదురుచూశారు.

ఒక్కో ఫలితం వెలువడుతున్న కొద్దీ మన ప్రగతి ప్యానెల్ అభ్యర్థులే విజయం సాధించడంతో ఆ ప్యానెల్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. నవంబరు 2 తెల్లవారుజామున ఫలితాలు పూర్తిగా వెల్లడయ్యాయి. ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో రాత్రంతా సందడి నెలకొనగా, వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల్లోనూ ఫలితాల సమాచారం విస్తృతంగా ప్రచారమైంది.

“ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో..


ఎన్నికల ప్రక్రియను రిటర్నింగ్ అధికారి అనుమల్ల సుభాష్ పర్యవేక్షించారు. అదనపు ఎన్నికల అధికారులుగా సురేందర్ ఉరగొండ, మహేంద్ర లక్ష్మప్రతి, మురళి అడ్డగట్ల, వివేక్ గుడ్ల వ్యవహరించారు. పోలింగ్ సమయంలో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడంతోపాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు.

కుర్మపల్లిలో కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పెన్ పవర్, నవంబర్ 05:

చింతపల్లి మండలంలోని కురంపల్లి గ్రామంలోకామినేనిహాస్పిటల్‌సౌజన్యంతోఉచితవైద్యశిబిరంఘనంగానిర్వహించబడింది. గ్రామంలోని నిరుపేదలు, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలకు వైద్యులు ఉచితంగా బీపీ(రక్తపోటు),షుగర్(మధుమేహం) పరీక్షలునిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలి, పాటించాల్సిన జాగ్రత్తలపై వైద్య బృందం పలు సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతప్రజలకు మెరుగైన వైద్య సేవలు



అందించడానికి ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామస్థులకు వైద్య సేవలు అందించినకామినేనిహాస్పిటల్‌యాజమాన్యానికి, వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, కామినేని హాస్పిటల్ వైద్య బృందం, గ్రామస్థులు మహిళలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో విధుల పట్ల నిర్లక్ష్యం.

పెన్ పవర్, నవంబర్ 05:



నర్సింలపేట మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలోఅంగన్‌వాడీ కేంద్రం కన్నయ్య చిన్నపిల్లవాడు కనురెప్ప కింద గాయపడినట్లు తల్లిదండ్రులు వెల్లడించారు. విద్యార్థుల పట్ల టీచర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, విధులు పక్కనబెట్టి వ్యక్తిగత పనులు లేదా ఫోన్లలో మునిగిపోవడం వంటి ఘటన చోటు చేసుకుంది .చిన్న పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి, వారి సంరక్షణ చూసుకోవాల్సిన బాధ్యత కలిగిన సిబ్బంది ఇలా ప్రవర్తించడంపై తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ విధమైన నిర్లక్ష్య ధోరణి వల్ల జరిగే నష్టాలు మరియు దీనిపై తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవాలి.విద్యార్థుల భద్రతకు ముప్పుఅంగన్‌వాడీలకు వచ్చేది 3 నుండి 6 సంవత్సరాల లోపు ఉన్న చిన్న పిల్లలు. టీచర్లు పర్యవేక్షించకుండా వ్యక్తిగత పనులు మునిగిపోవడం జరుగుతున్న నేపథ్యంలో కూర్చుంటే పిల్లలు కింద పడటం, ఒకరినొకరు నెట్టేసుకోవడం లేదా గది బయటకు వెళ్ళిపోవడం వంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.పిల్లల భవిష్యత్తుకు పునాది అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పడుతుంది. టీచర్ తన విధులను నిర్లక్ష్యం చేయడం వల్ల పిల్లలకు కనీస అక్షరాలు, ఆటపాటలు, మంచి అలవాట్లు అలవడవు.

ఇలాంటి నిర్లక్ష్యపూరిత సంఘటనలు ఇలాంటి ఇంకెప్పుడు జరగకుండా బాధ్యులపై చర్యల తీసుకోవాలి విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తెలిపారు.

చిటత్తూరు ఎం పి టి సి పోలింగ్ సరళిని పరిశీలించిన దండి నరేంద్ర

- జనసేన అభ్యర్థి యానాది మణికి అనుకూల తీర్పు వస్తుందన్న ఆశాభావం

తొట్టంబేడు, పెన్ పవర్, నవంబర్ 05:

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని చిటత్తూరు ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలోశివనాధపాలెం,శివనాధపురం,కారాకొల్లు, చిటత్తూరు గ్రామాల పోలింగ్ కేంద్రాలను జనసేన నియోజకవర్గ సమన్వయకర్త దండి నరేంద్ర సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా, సజావుగా సాగడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగియగా, జనసేన అభ్యర్థి యానాది మణికి ప్రజల ఆశీస్సులతో అనుకూల తీర్పు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణుల సమిష్టి కృషి, క్రమశిక్షణ, అంకితభావాన్ని అభినందిస్తూ ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికీ దండి నరేంద్ర



కృతజ్ఞతలు తెలిపారు.

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ఆదిశ్రీనివాస్‌కి తన కుమారుడివివాహానికిఆహ్వానివశీచిన బాదినేని రాజేందర్



పెన్ పవర్, నవంబర్ 05:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆదిశ్రీనివాస్ ని బుగ్గార మాజీ జెడ్పిటిసి బాదినేనిరాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారుఈ నెల 15వ తేదీన జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపంలో జరగనున్న తన కుమారుడి వివాహ మహోత్సవానికిహాజరైనూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వానించారుఈకార్యక్రమంలో వివిధ స్థాయిలకు చెందిననాయకులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో జోరుగా దొంగ ఓట్లు





-ప్రేక్షక పాత్రలో అధికారులు

పెన్ పవర్ రొంపిచర్ల మండలం నవంబర్ 5

రొంపిచెర్ల మండలంలో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికలలో టీడీపీవర్గీయులు దొంగ ఓట్లు జోరుగా వేసుకున్నారు.

మండలంలోని బొమ్మయ్యగారిపల్లె, రొంపిచెర్ల, గానుగచింత,పెద్దగొట్టిగల్లుగ్రామ పంచాయతీల్లో దొంగ ఓట్లు భారీగా వేశారు. వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి కోటా సుష్మ మండలంలోని 8, 9, 10, 24 పోలింగ్ బూతులలో భారీగా రిగ్గింగ్ చేశారని రాష్ట్ర ఎన్నికల కమీషనర్కు, జిల్లా కలెక్టర్కు, సబ్ కలెక్టర్కు, ఆర్వోకు రిగ్గింగ్పై పిర్యాదు చేశారు. రొఒపిచెర్ల బాలికల ఉన్నతపాఠశాలలోని పోలింగ్ బూతులలో మధ్యాహ్నం 2 గంటలకే 90 శాతం పోలింగ్ ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించారు.

పుంగనూరు, పులిచెర్ల మండలాలకు చెందిన టీడీపీవర్గీయులుపెద్దగొట్టిగల్లు,బొమ్మయ్యగారిపల్లె గ్రామల లో పోలింగ్ బూతులలో ఏజెంట్లను బెదిరించి భారీగా దొంగ ఓట్లు వేశారు. అధికారులు అందరు అధికార పార్టీకి అనుకూలంగా పని చేశారు. ఉదయం పోలింగ్ ప్రారంభానికి ముందే రొంపిచెర్ల బాలుర, రొంపిచెర్ల బాలికల ఉన్నత పాఠశాలల్లో వైఎస్సార్సీపీ ఏజెంట్లను పోలింగ్ కేంద్రంలోకి రాకుండా టీడీపీ వర్గీయులు అడ్డుకున్నారు. అనంతరం పోలీసులు జోక్యం చేసుకుని ఏజెంట్లను పోలింగ్ కేంద్రానికి పంపారు. రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠవాలలోపోలింగ్ బూతులను జిల్లా ఎన్నికల పరిశీలికుడు చందు పరిశీలించారు.

అలాగే రొంపిచెర్ల బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను అడిషనల్ ఎస్పీ మహబుబ్ బాషా పరిశీలించారు. మండల ఎన్నికల రిట్నరింగ్ అధికారి మురళి, తహశీల్దార్ కిరణ్ కుమార్ పోలింగ్ కేంద్రాలని తనిఖీ చేశారు.

తొట్టంబేడులో పోలింగ్ సరళిపై ఎన్నికల వ్యయ పరిశీలకుల పర్యవేక్షణ





- ఆర్ ఓ, ఎంపీడీవోలకు కీలక సూచనలు..

- పారదర్శక ఎన్నికల నిర్వహణకు దిశానిర్దేశం

తొట్టంబేడు, పెన్ పవర్, నవంబర్ 05:

తొట్టంబేడు మండలంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియను ఎన్నికల వ్యయ పరిశీలకులు మహబూబ్ బాషా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలింగ్ సరళిని సమీక్షిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అధికారుల పనితీరును పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆర్ ఓ మరియు ఎంపీడీవో కి పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తత పాటిస్తూ, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

పిల్లమేడు దళితవాడలో ఎన్నికల బహిష్కరణ.. 100 మంది ఓటర్ల నిరసన



- దయనేడు పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి నిరాకరణ

తొట్టంబేడు, పెన్ పవర్, నవంబర్ 05

దయనేడు గ్రామంలోని పిల్లమేడు దళితవాడకు చెందిన ప్రజలు ఎన్నికలను బహిష్కరిస్తూ పోలింగ్ కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కారం కావాలంటూ సుమారు 100 మంది ఓటర్లు ఓటు వేయకుండా ఆందోళనకు దిగారు. నిరసన చేస్తున్న ప్రజలను ఇరు పార్టీల నాయకులు బుజ్జగించి, ఓటు వేయాలని కోరుతున్నారు.

తొట్టంబేడులో పోలింగ్ కేంద్రాల పరిశీలన

- ఎన్నికల సరళి, ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ పట్టణ అధ్యక్షుడు జి. విజయ్ కుమార్

తొట్టంబేడు, పెన్ పవర్, నవంబర్ 05:



తొట్టంబేడు మండలంలో జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ సరళిని టీడీపీ పట్టణ అధ్యక్షుడు జి. విజయ్ కుమార్ పరిశీలించారు.

మండలంలోని బసవయ్యపాలెం, జ్ఞానమ్మ కండ్రిగ, శేషమనాయుడు కండ్రిగ, దిగువ కొడతనేరి, చిన్న కనపర్తి, పెద్ద కనపర్తి, పూడి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంట రమేష్, ఏఎంసీ చైర్మన్ చెంచయ్య నాయుడు, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఆరుముగం, చంద్రశేఖర్, మురళి, రమక్క, సిద్ధుల నాయుడు, హరి నాయుడు, బాలాజీ, సురేష్ నాయుడు, రమేష్, దయాకర్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చిట్టత్తూరు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన సాయి కొట్టే ప్రసాద్

- పారదర్శక ఎన్నికలు.. ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు

తొట్టంబేడు, పెన్ పవర్ ,నవంబర్ 05:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం చిట్టత్తూరు ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు సాయి కొట్టే ప్రసాద్ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

ఈ సందర్భంగా పోలింగ్ నిర్వహణ, ఓటర్ల రాకపోకలు, ఎన్నికల ప్రక్రియ తీరును పరిశీలించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన తెలిపారు.

శ్రీకాళహస్తిలో ఘనంగా న్యాయ అవగాహన వారోత్సవాలు

- గిరిజన కాలనీలో ర్యాలీ, సదస్సు.. ఉచిత న్యాయ సేవలపై అవగాహన

శ్రీకాళహస్తి, పెన్ పవర్, నవంబర్ 05:



జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ(DLSA) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న న్యాయ అవగాహన వారోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని లంకమిట్ట గిరిజన కాలనీలో న్యాయ అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికిపాటి రమేష్ తదితరులు కార్యక్రమానికి నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా గిరిజనులకు చట్టాలు, ప్రాథమిక న్యాయ హక్కులు, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. నిరుపేదలు కోర్టుల ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందే విధానాన్ని వివరించారు.

న్యాయవాది గరికిపాటి రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, కుటుంబ, ఆస్తి వివాదాల బాధితులు న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. క్షణికావేశంలో కేసులు నమోదు చేసుకుని సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గరికిపాటి రమేష్, శ్రీరామ్, స్థానిక గిరిజనులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మూడు తరాల అనుబంధానికి మధుర వేదికగా శ్రీచైతన్య



- ఆడపిల్లల గొప్పతనాన్ని చాటుతూ అమ్మమ్మలు, నానమ్మలు, తల్లులతో ఆత్మీయ వేడుక

శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,నవంబర్ 05:

శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీచైతన్య పాఠశాల ప్రీ ప్రైమరీ విభాగంలో మూడు తరాల ప్రేమానుబంధాలను చాటుతూ ప్రత్యేక వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆడపిల్లల ప్రాముఖ్యత, కుటుంబ విలువలను తెలియజేస్తూ అమ్మమ్మలు, నానమ్మలు, తల్లులు, చిన్నారులు ఒకే వేదికపై సందడి చేశారు.

ఈ సందర్భంగా చిన్నారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆటపాటలు, వినోదభరిత పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని అలరించారు. మూడు తరాల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతను పెంపొందించిన ఈ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

పాఠశాల ప్రిన్సిపల్ ఎ. రూపాదేవి మాట్లాడుతూ.. ఆడపిల్లలు కుటుంబానికి ప్రెషర్ కాదు.. జీవితానికి ప్లెజర్! ఆడపిల్లను గౌరవించే కుటుంబం ఎదుగుతుంది.. అవకాశమిచ్చే సమాజం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు. ఏజీఎం సురేష్ మాట్లాడుతూ ఆడపిల్లలకు సమాన అవకాశాలు, ప్రోత్సాహం కల్పించినప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జులు వాసంతి, కల్పనతో పాటు ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొట్టంబేడు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మాసారపు సుబ్బయ్య




తొట్టంబేడు, పెన్ పవర్, నవంబర్ 05:

తొట్టంబేడు మండలంలో జరుగుతున్న జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ పరిశీలకులు మాసారపు సుబ్బయ్య తొట్టంబేడు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళిని పరిశీలించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగుతున్న తీరును సమీక్షించారు.

నెల్లూరు సెంట్రల్ జైలు నుంచే పెళ్లకూరు జడ్పీటీసీ బరిలో పెదరాయుడు వైఎస్సార్సీపీ అభ్యర్థి.. కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి

పెన్ పవర్ నెల్లూరు



తిరుపతి జిల్లా నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి మండలాల పరిధిలో 17 ఎంపీటీసీ సెగ్మెంట్లు, ఒక జడ్పీటీసీ స్థానానికి పోలింగ్ కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో పెళ్లకూరు జడ్పీటీసీ స్థానానికి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిపోటీ చేస్తున్నారు.

వరుస కేసుల నేపథ్యంలో నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి జైలు నుంచే జడ్పీటీసీ ఎన్నికల బరిలో నిలవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన అభ్యర్థిత్వం పెళ్లకూరు మండల రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

మా మద్దతు నాగేశ్వరరావు కే : వెంకట కృష్ణ గౌడ్

పెన్ పవర్ నెల్లూరు

పశువేముల గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా నిలబడుతున్న దోసపాటి నాగేశ్వరరావు కే తమ మద్దతు అని గ్రామ టీడీపీ నాయకులు .వెంకట కృష్ణ గౌడ్ తెలిపారు. కష్ట కాలంలో పార్టీ కి, ప్రజలకు అండగా నిలిచిన నాగేశ్వరరావు కే తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని వెంకట కృష్ణ గౌడ్ అన్నారు.

జనసేన పై పొంగూరు నారాయణ కుటుంబం చూపిస్తున్న ఆప్యాయత,అనుబంధం..





పెన్ పవర్ నెల్లూరు

నిష్కల్మష మహిళా శక్తి అందిన విజయండ మహిళా సాధికారతకు నిలువుటద్దం!మా యమ్మ రమమ్మ,మా సోదరీమణులు శర్మి, సిందూర నారాయణ,షరణినారాయణ,అనురాధ,విజేత కూటమి ఆప్యాయతానురాగాల మధ్య ఘన విజయం!జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ ఆకాంక్షించిన మహిళా సాధికారతకు ప్రతిరూపంగా, 21వ డివిజన్ నుంచి కార్పొరేటర్గా ఘనవిజయంసాధించినశ్రీమతి గునుకుల విజయలక్ష్మి కి ఆత్మీయ ఆలింగనం చేసి అభినందనలు తెలిపిన మా ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, పెద్దల మధ్య ఆనందోత్సాహాలతో విజయోత్సవం వైభవంగా సాగింది.

ఈ ఆత్మీయ వేడుకలో మా రమమ్మ, మా బిడ్డలు, శ్రీమతి సిందూర గారు, శ్రీ షరిణి గారు,రుద్రమలా సౌర్యం చాటిన కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి ప్రశాంతి గారు, మాజీ సర్పంచ్ తాళ్లపాక అనూరాధ గారు, మాజీ జెడ్పీటీసీ విజేత గారు తదితరుల ఆప్యాయత, ఆశీస్సులు ఎంతో ఆనందాన్ని కలిగించాయి.

మహిళలు నాయకత్వ బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ముందుండాలనే పవన్ కళ్యాణ్ గారి ఆశయానికి అనుగుణంగా,ఇంతమందిఆదర్శప్రాయుల స్ఫూర్తిని తీసుకుని, అదే సేవాభావంతో ప్రజల మధ్య ఉంటూ మరింత బాధ్యతగా ముందుకు సాగాలని నా సతీమణి విజయలక్ష్మి గారినిమనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఈ విజయం ఒక వ్యక్తిది మాత్రమే కాదుఁ మహిళా శక్తికి, ప్రజల నమ్మకానికి, మహిళా సాధికారతకు దక్కిన గౌరవం.

ఈనెల 23న నెల్లూరు మేయర్, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం : రెడ్డికే డిప్యూటీ మేయర్

పెన్ పవర్ నెల్లూరు

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన 72 మంది కార్పొరేటర్లు, ఎన్నికైన మేయర్ ఈనెల 23వ తేదీనా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు జరిగిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో నూతనంగా ఎన్నికైన మేయర్లు, కార్పొరేటర్లు, ఛైర్మెన్లు, కౌన్సిలర్లు అదే రోజు ప్రమాణ స్వీకారం చేస్తారు. నెల్లూరు కార్పొరేషన్ కు సంభందించి 23వ తేదీ ఉదయం నెల్లూరులోని కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఆ సమావేశంలో నూతన మేయర్ రూప్ కుమార్ యాదవ్, 72 మంది నూతన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేస్తారు. మరో వైపు డిప్యూటీ మేయర్ పదవి ఎవరిని వరిస్తుందో అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మేయర్ రూప్ కుమార్ యాదవ్ నెల్లూరు సిటీ నియోజకవర్గంకు చెందిన నాయకుడు. అందుకే డిప్యూటీ మేయర్ పదవి రూరల్ నియోజకవర్గంలోని వ్యక్తికి ఇవ్వాలని ఇప్పటికే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిడ మంత్రి నారాయణ వద్ద ప్రతిపాదన పెట్టగా ఆయన అంగీకరించినట్లు తెలిసింది. మరో వైపు డిప్యూటీ మేయర్ పదవి ఏ సామాజిక వర్గం వ్యక్తిని వరిస్తుందో కూడా ఆసక్తిగా మారింది. రిజర్వేషన్ల పరంగా నెల్లూరు మేయర్ స్థానం జనరల్ కు రిజర్వు అయింది. అయితే ఆ స్థానంలో టిడిపి అధిష్ఠానం బిసి సామాజిక వర్గంకు చెందిన రూప్ కుమార్ యాదవ్ ను పోటీకి పెట్టగా విజయం సాధించారు. జనరల్ స్థానాన్ని బీసికి కేటాయించడంతో డిప్యూటీ మేయర్ స్థానం రెడ్డి సామాజిక వర్గానికి ఇచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కార్పొరేటర్లలో ఒకరిని డిప్యూటీ మేయర్ పదవి వరించబోతుంది అన్న మాట. నూతన డిప్యూటీ మేయర్ ను కూడా 23న కార్పొరేటర్లు ఎన్నుకోనున్నారు.

సౌత్ మోపూర్ గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

పెన్ పవర్ ,నవంబర్ 05:

నెల్లూరు రూరల్ పరిధిలోని సౌత్ మోపూరు లో ఎంపీటీసీ, జడ్పిటిసి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులను సమన్వయం చేసుకుంటున్న కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన పోలింగ్ సరళిని పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ నాయకులందరూ ఐక్యంగా కష్టపడి పని చేయాలని సూచించారు.

విద్య వైద్య మెరుగుపరచాలని ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసినా కెసిఆర్ అని రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేసింది ఏమీ లేదని.

-మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ జీవన్ రెడ్డి

పెన్ పవర్, నవంబర్ 05:

విద్య వైద్య మెరుగుపరచాలని ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసినా కెసిఆర్ అని రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేసింది ఏమీ లేదని.....

జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలోని ధర్మనాయక్ తండా సేవాలాల్ మందిరంలో పూజలో పాల్గొన్నారు. మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి

ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ...

ఉమ్మడి రాష్ట్రంలో గిరిజనులకు రిజర్వేషన్లు 6% శాతం ఉంటే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేసీఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చారు

కెసిఆర్ తండాలన్నీ గ్రామపంచాయతీగా చేశారు

ఇక్కడ మీకు గ్రామం ఏర్పడి గ్రామపంచాయతీ చేయబట్టి మీ రోడ్లు మీ మురికి కాలువలు మీరు వేయించుకోగలిగారు

కెసిఆర్ ప్రతి గ్రామం పచ్చదనంతో వెళ్లి విరియాలని పల్లె ప్రకృతి వనాలను ప్రారంభించారు

గతంలో లేని విధంగా క్రీడా ప్రాంగణాలు మిషన్ భగీరథ వైకుంఠధామాలు ఏర్పాటు చేశారు

బీ ఆర్ ఎస్ పార్టీ సర్పంచులు ఇతరులకు మనకు వ్యత్యసం చూపించాలి

కెసిఆర్ గారి పాలన గ్రామాలకు ఒక గుర్తింపు తెచ్చిందిఈరోజుహరితహారంమాయఅయిపోయింది

ప్రతి గ్రామంలో నర్సరీ ఉండే మొక్కల పెంపకం ఉండే గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు ఇవ్వడం వల్ల శుభకార్యాలకు ఆ శుభకార్యాలకు అన్నిటికీ పనికొస్తున్నాయి ఇవ్వన్ని ఆలోచన చేసింది కేసీఆర్

పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో ఉద్యోగాలు కూడా అంతే ముఖ్యం

ఈ రోజు మెడికల్ కాలేజ్ ఎక్కడి నుంచి వచ్చింది ఇప్పుడు ఎమ్మెల్యే చెప్తుండు

ఆనాడు కేసీఆర్ పాలన సౌలభ్యంతో పాటు విద్య వైద్య సదుపాయాలు మెరుగు పరచాలని తెలంగాణలో ఉన్న పది జిల్లాలను 33 జిల్లాలకు పెంచారువిద్య వైద్య మెరుగుపరచాలని ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారు

మెడికల్ కాలేజీతో సీట్ల పెరుగుదల ఒకటి వచ్చింది



మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 10,000 పైన మెడికల్ కాలేజీ సీట్లు ఉన్నాయి చేరిక ప్రతి మొదటి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో ఎక్కువ మెడికల్ సీట్లు ఉన్నది 10,000 పైన ఉన్నాయి అది కేసీఆర్ ఆలోచన విధానంతోని మెడికల్ కాలేజీ సీట్లు మన పిల్లలకు వైద్య వైద్యం పట్ల మనకు అవకాశాలు మెరుగు అయినాయి

వైద్య సదుపాయాలు ఇప్పుడు 3 సంవత్సరాల నుండి చెడకొట్టారు

ఆనాడు కేసీఆర్ ఆలోచన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని జిల్లా కేంద్రాలలో ఆసుపత్రులు మంజూరు చేశారు

ఇప్పుడు కట్టే భవనాలు కాంగ్రెస్ వచ్చినాక మంజూరు అయినవి కాదు రేవంత్ రెడ్డి చేసినవి కాదు ఎమ్మెల్యే ఎం చెప్తున్నారో తెలీదు కానీ ఆనాడు కేసీఆర్ మంజూరు చేసిన భవనం

కట్టే భవనాలు కేసీఆర్ మంజూరు చేసిన భవనాలు 3సంవత్సరాలు నిద్రపోయి జగిత్యాల లోని కెనాల్ పైన వేస్తున్న రోడ్ 3 సంవత్సరాల క్రితం మంజూరు అయిన టెండర్

కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును మూడు సంవత్సరాల్లో కట్టాడు లక్ష కోట్ల కాళేశ్వరం బ్యారేజ్ 3 సంవత్సరాలలో కట్టారు కానీ రేవంత్ రెడ్డి తుమ్మడి హట్టి ప్రాజెక్ట్ కట్టలేకపోతున్నాడు మహారాష్ట్రతో ఒప్పందం లేదు

ఏలాంటి ప్లాన్ లేకుండా మహారాష్ట్ర పోయినాడు మళ్ళీ మనకు పూర్వ పాలన రావాలి కేసీఆర్ పాలన రావాలి

మొత్తం సమాజం కొరకు కేసీఆర్ పాలన రావాలి

ముక్యంగా గిరిజన బిడ్డల కొరకు కేసీఆర్ పాలన రావాలి నేను ఆనాడు శాసన మండలిలో ఏ ఇంద్ర స్వాహాని కేస్ మీకు ఆటకంగా మారుతుంది అని మీరు భవించారో ఆ ఇంద్ర స్వాహాని కేస్ దీనికి ఆటంకం లేదు ఇది బాబా సాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా జనాభా ప్రాతిపదికన గిరిజనులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పింప చేయాలి దానికి అనుగుణంగా మన జనాభా 10% ఉంది కాబట్టి 6% నుండి 10% పెంచడంతోని మనకు 10% అమలు అవుతుంది


సేవాలాల్ మహారాజ్ ఆలోచన విధానాన్ని అమలుకు తెస్తుంది ఎవరు అంటే కేసీఆర్ ఆ దిశగా అందరు పని చేయండి

అంత నాతోనే నడుస్తది అంటే ఎవరితో ఎం కాదు వాళ్ళతో ఎం కాదు

నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన పనులే తప్ప కొత్తగా జరిగిన పనులేవీ లేవు

ఈ కార్యక్రమంలో సర్పంచులు సంతోష్, రమేష్,రమ భాస్కర్, మండల అధ్యక్షులు తేలు రాజు, సత్యం రావు,ఆకుల రాజిరెడ్డి, చిరంజీవి, ఆనంద్ రెడ్డి, గంగాధర్,రవి నాయక్,శేఖర్, శ్రీను, వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

డాక్టరేట్ పొందిన భూపతిపూర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు బొల్లెచిన్నయ్యను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం.



పెన్ పవర్, నవంబర్ 05:

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న బొల్లెచిన్నయ్య కు డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం విద్యారంగంలో 31 సంవత్సరాల సుదీర్ఘ సేవలు మరియు ప్లాస్టిక్ నిర్మూలన వంటి సామాజిక కార్యక్రమాల్లో సేవలందిస్తున్న ఉపాధ్యాయుడు బొల్లె చిన్నయ్య సేవలను గుర్తించి అమెరికాలోని లూసియానా యూనివర్సిటీ చిన్నయ్యకి గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుని సామాజిక సేవలను విద్యారంగం పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని పలువురు అభినందించారుఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుంగూరు సురేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్ టిఆర్టిఎఫ్ సంఘ రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు రాజన్న జిల్లా కార్యదర్శులు గిరిధర్ ఎలిగేటి రాజా కిషోర్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు బొల్లె గంగాధర్ మరియు పల్లి రాజేందర్ కార్యవర్గ సభ్యులు కటకం మధు సూధన్, సామల రాజకిరణ్, కార్తీక్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

చెర్ల కొండాపూర్ లో గేదె జాతి దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు వేసిన సర్పంచ్ దేవుని రవి ఉప సర్పంచ్ ఆర్ముర్ లక్ష్మీనారాయణ



పెన్ పవర్, నవంబర్ 05:

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ గ్రామంలో రాయికల్ మండల పశుసంవర్ధక శాఖ ప్రాథమిక పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో గేదె జాతి దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది

ఈ కార్యక్రమంలో మొత్తం,31 గేదజాతి దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ దేవుని రవి,మరియు ఉప సర్పంచ్ ఆర్ముర్ లక్ష్మీనారాయణ మరియు పాడి రైతులు ఆకుల గంగారెడ్డి, రాజేశం,దేవరెడ్డి మరియు పశు వైద్య సిబ్బంది మహమ్మద్ అజమ్ ఖాన్ పశు వైద్య గణాంక సహాయకులు , శోభ తదితరులు పాల్గొన్నారు.

బాల్ దివస్ తో భవిష్యత్ భారత్ కు పునాది-అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్.

పెన్ పవర్, నవంబర్ 05:

నేటి బాలలే రేపటి పౌరులని ఆ క్రమంలో బాల్ దివస్ తో భవిష్యత్తు భారతావనికి పునాది రాళ్లను వేయవచ్చునని అదనపు కలెక్టర్ మరియు ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖాధికారి కె.అనిల్ కుమార్ అన్నారు. కేంద్రప్రభుత్వ బాలవికాస్ అభియాన్ ఆధ్వర్యంలో నవంబర్ 1వ తారీకు నుండి 14 వ తారీకు వరకు భారతదేశవ్యాప్తంగానిర్వహించేబాల్ దివస్ పక్షోత్సవాల కార్యక్రమాన్ని సంబంధిత పోస్టర్లు,కరపత్రాలను ఆవిష్కరించి గురువారం కలెక్టరేట్ అదనపు కలెక్టర్ రెవెన్యూ చాంబర్ లో ప్రారంభించారు.

అభియాన్ రాష్ట్ర కన్వీనర్ డా: పరికిపండ్ల అశోక్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అనిల్ కుమార్ మాట్లాడుతూ బాల్ దివస్పక్రోత్సవాలను బాలల హక్కులపై అవగాహన, నైపుణ్యాల వెలికితీత, ఆరోగ్యం మరియు పోషణ లక్ష్యాలుగా 15




రోజులపాటు ప్రణాళికబద్ధంగా సాంస్కృతిక, సాహిత్య, సృజనాత్మక మరియు క్రీడా పోటీలు నిర్వహించడ0 జరుగుతుందని,సంబంధిత అధికారులు తప్పనిసరిగా విజయవంతం చేయాలని తేలిపారు. అభియాన్ రాష్ట్ర కన్వీనర్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డా:పరికి పండ్ల అశోక్ మాట్లాడుతూ పక్షోత్సవాల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా బాలల సభ/బాలల పార్లమెంట్, బాలల ఆనందోత్సవాలు/బాలల జాతర లతో పాటు,వ్యాసరచన,చిత్ర లేఖన,ఆటల పోటీలు మరియు పక్షోత్సవాల చివరి అంకంగా వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు అవార్డులు, ప్రశంస పత్రాలను అందజేయడం ద్వారా వారిని ప్రోత్సహించి భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దే క్రమంలో నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టడం బాల దివస్ పక్షోత్సవాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి రాజేంధ్రప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, సీనియర్న్యాయవాది కొండబత్తులయాదగిరి,సామాజిక వేత్త మూలగుండ్ల వెంకన్న,విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, కోఆర్డినేటర్ శేషు తదితరులు పాల్గొన్నారు.

రామజీపేటలో విద్యుత్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న భూమయ్యకు రాయికల్ మండల పంచాయతీ కార్యదర్శులు12,వేల ఆర్థిక సాయం

పెన్ పవర్, నవంబర్ 05:

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామ పంచాయతీలో ఎంపీడబ్ల్యు వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న భూమయ్య విద్యుత్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న విషయం తెలిసిన వెంటనే మానవతా దృక్పథంతో స్పందించిన రాయికల్ మండల పంచాయతీ కార్యదర్శులు

రాయికల్ మండలంలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు స్వచ్ఛందంగా తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించి, మొత్తం రూ.12,000/- భూమయ్యకి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా అందజేయడం అభినందనీయం.



ఆపద సమయంలో మానవత్వంతో స్పందించి, తోటి ఉద్యోగికి

వృద్ధాప్యంతో వల్లపు రామస్వామి మృతి



పెన్ పవర్, నవంబర్ 05:

పెద్దవంగర గ్రామానికి చెందిన 7వ వార్డు సభ్యురాలు వల్లపు సబితా కుమార్ తండ్రి వల్లపు రామస్వామి (75)గురువారంతెల్లవారుజామునవృద్ధాప్యంతోమృతిచెందారు.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ముద్దసానిపారిజాతసురేష్,ఉపసర్పంచ్అనపురంవినోద్ రామస్వామిభౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు నరేష్, మండల మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, వల్లపు రామస్వామి కుమార్, వల్లపు యాకయ్య తదితరులు పాల్గొని రామస్వామికి నివాళులర్పించారు.

మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత యూనిఫాంలు పంపిణీ



పెన్ పవర్, నవంబర్ 05:

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల జగిత్యాల జిల్లా మేడిపల్లిలో విద్యార్థి-విద్యార్థినులకు ఉచిత యూనిఫాం, బ్యాగ్స్,షూస్ , పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కొంక వేణు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, కళాశాల అభివృద్ధి కమిటీ (సీడీసీ) చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు.



ఈ కార్యక్రమంలో సిడిసి (సీడీసీ) చైర్మన్ మార్గం నర్సిరెడ్డి, కమిటీ సభ్యులు చేపూరి నాగరాజు, నవీన్ రెడ్డి, దశరథ్ రెడ్డిలతో పాటు కళాశాల అధ్యాపక బృందం అనీష్,


విశ్వప్రసాద్,రాజు, గుర్రాల సాయికృష్ణ, రాంబాబు, రాజశేఖర్, అరుణ్, లక్ష్మణ్ జ్ఞానేశ్వర్,నాగేశ్వరి,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

--బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

పెన్ పవర్, నవంబర్ 05:

ఆర్టీసీలో ఏళ్ల తరబడి సేవలుందించి విరమణ పొందిన 18,000 మంది రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ డిమాండ్ చేశారు.దేవరకొండ పట్టణంలోని స్థానిక బస్ స్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు చేపట్టిన నిరాహార దీక్షకు ఆయన హాజరై, వారికి బిఆర్ఎస్ పార్టీ తరపున పూర్తి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా భీల్యానాయక్ మాట్లాడుతూ... గత కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు అన్ని విధాలా అండగా నిలిచిందని, ఉద్యోగ భద్రత కల్పించడమే కాకుండా సంస్థను లాభాల బాటలో నడిపించిందని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్టీసీ సోదరులను అన్ని రకాలుగా మోసం చేస్తోందని మండిపడ్డారు. ఏళ్లుగా రావాల్సిన కనీస పెండింగ్ బకాయిలను కూడా చెల్లించకుండా రిటైర్డ్ ఉద్యోగులను, వారి కుటుంబాలను ఆర్థికంగా



తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం తుగ్లక్ పాలనకు నిదర్శనమని విమర్శించారు.రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి తమ పార్టీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించకపోతే, రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం ఈ ఆర్టీసీ ఉద్యోగుల ఆగ్రహంతోనే మొదలవుతుందని భీల్యానాయక్ హెచ్చరించారు.

పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

పెన్ పవర్, నవంబర్ 05:

వెల్దండ మండలంలోని పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని చెరుకూరు గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు అన్నారు. పట్టబద్రులంతా తమ ఓటుతోనే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధికమెజార్టీతోగెలిపించాలనిఆయనపిలుపునిచ్చారు

.గురువారం ఓటు నమోదు చేసుకున్న బీఎల్ఓ డిక్లరేషన్ పత్రాలను ఎమ్మార్వో భీష్వ కార్తీక్ కుమార్ కు అందజేశారు.పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వెంటనే నమోదు చేసుకోవాలని, గడువు ముగిసేలోపు ఎవరూ మిగిలిపోకుండా చూడాలని ఆయన కోరారు. యువత, పట్టభద్రులు తమ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, ఉపసర్పంచ్ కొండలు, మాదిగల ఐక్యవేదిక అధ్యక్షులు దూళ్ళ సామేల్,వార్డు సభ్యులు పురుగుల లాలయ్య,మీసాల రాజు, జంగయ్య,



రామచంద్రయ్య,రమేష్, రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి వెనుకే నడిచిన ఓటు
భారీగా గెలిచిన స్వతంత్రులు, రెబల్స్

విజయవాడ, నవంబర్ 5, :
ఏపీ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి హవా కనిపించింది. కానీ అదే సమయంలో రెబల్స్ కూడా పార్టీలకు షాక్ ఇచ్చారు. టికెట్ రాలేదని వెనక్కి తగ్గలేదు. పార్టీ గుర్తు లేకుండానే స్వతంత్రులుగా పోటీ చేశారు. కొన్ని చోట్ల వార్డులు గెలిచారు. మరికొన్ని చోట్ల ఏకంగా చైర్‌పర్సన్ పీఠాలనే దక్కించుకున్నారు. విశాఖ నుంచి పిఠాపురం వరకు.. నెల్లిమర్ల నుంచి సాలూరు వరకు తమ సత్తా చూపించారు. కూటమి గెలుపు మధ్య రెబల్స్ విజయాలు ఇప్పుడు పార్టీల్లో చర్చగా మారాయి.విశాఖ ఎన్నికల్లో సుమారు 40 మంది రెబల్స్ స్వతంత్రులుగా పోటీ చేశారు. వీరిలో ఎనిమిది మంది గెలిచారు. 36, 39, 41, 73, 86, 98, 106, 118 వార్డులను స్వతంత్రులు కైవసం చేసుకున్నారు. వీరిలో కొందరు టీడీపీ, జనసేన టికెట్లు ఆశించి భంగపడిన నేతలే. కొన్ని చోట్ల ఒకే కూటమి నుంచి ఇద్దరు, ముగ్గురు రెబల్స్ పోటీకి దిగారు. దీంతో అధికారిక అభ్యర్థుల ఓట్లు చీలిందనే చర్చ జరిగింది. విశాఖలో కూటమి 120 వార్డులకు గాను 98 గెలిచినా.. రెబల్స్ గెలుపు మాత్రం నాయకులకు కొత్త తలనొప్పిగా మారింది.పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలోనూ ఇదే జరిగింది. అక్కడ చైర్‌పర్సన్ పీఠం జనసేనకు దక్కింది. కానీ పలు వార్డుల్లో స్వతంత్రులు గెలిచారు. పది మంది స్వతంత్రులు గెలిచారు. జనసేన, టీడీపీ, వైసీపీల్లో టికెట్ రాని అసంతృప్త నేతలు స్వతంత్రులుగా బరిలోకి దిగారు. అంటే పార్టీకి ఓటేస్తూనే.. తమకు నచ్చిన స్థానిక నాయకుడిని కూడా గెలిపించారన్న మాట.

నెల్లిమర్ల, సాలూరులో పీఠాలే సొంతం
రెబల్స్ ప్రభావం వార్డులకే పరిమితం కాలేదు. నెల్లిమర్లలో టీడీపీ టికెట్ ఆశించి భంగపడిన లంక అప్పలనాయుడు స్వతంత్రంగా పోటీ చేసి చైర్‌పర్సన్‌గా గెలిచారు. సాలూరులోటీడీపీ రెబల్ జి. అరుణ కూడా స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. కర్నూలు జిల్లా ఆదోనిలో జనసేన రెబల్ అధికారిక బీజేపీ అభ్యర్థిపై గెలిచారు. టికెట్ లేకపోయినా.. తమకున్న స్థానిక బలంతో ఈ నేతలు గెలవడం పార్టీలకు గట్టి సందేశమే.


రెబల్స్ వెనుక ఉన్న బలమేంటి
ఈ గెలుపుల వెనుక స్థానిక పరిచయాలు, ప్రజల్లో ఉన్న పేరు ప్రధానంగా కనిపిస్తున్నాయి. కొందరు ఏళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉన్నారు. స్థానిక సమస్యలపై పనిచేశారు. మరికొందరికి బలమైన అనుచరగణం ఉంది. టికెట్ రాకపోవడంతో అదే బలాన్ని నమ్ముకుని స్వతంత్రులుగా పోటీ చేశారు. కొన్ని చోట్ల కులం, కుటుంబం, వ్యాపార వర్గాల మద్దతు కూడా కలిసొచ్చి ఉండొచ్చు. పార్టీ గుర్తు కంటే అభ్యర్థి ఎవరు అన్నదానికే ఓటర్లు ప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది. రాజకీయాల్లో ఓ మాట ఉంది. పార్టీ జెండా నీడనిస్తుంది. కానీ ఓటు మాత్రం వ్యక్తి వెంట నడుస్తుంది. ఈ ఎన్నికల్లో కొన్ని చోట్ల అదే జరిగింది. పార్టీలు తమకు నచ్చిన వారికి టికెట్లు ఇచ్చాయి. ఓటర్లు మాత్రం తమకు నచ్చిన వారిని గెలిపించారు. పాత నేతలను పక్కనపెట్టారా, కొత్తవారికి అవకాశం ఇచ్చారా, కుటుంబ సభ్యులకు టికెట్లు ఇచ్చారా అన్న చర్చ కూడా మొదలైంది.

కుటుంబాలు, వర్గాల మధ్య పోరు
కొన్ని చోట్ల టికెట్ల కేటాయింపుపై కుటుంబాలు, వర్గాల మధ్య అసంతృప్తి ఉందనే చర్చ జరుగుతోంది. ఏళ్లుగా పార్టీ కోసం పనిచేసిన వారిని పక్కనపెట్టడం, స్థానికంగా బలమున్న వారికి టికెట్ ఇవ్వకపోవడం తిరుగుబాట్లకు కారణమై ఉండొచ్చు. కుటుంబాల మధ్య ఆధిపత్య పోరు కూడా కొన్ని చోట్ల ప్రభావం చూపి ఉండొచ్చు. అయితే ప్రతి రెబల్ గెలుపునకు ఇదే కారణమని చెప్పలేం. ఒక్కో చోట పరిస్థితి ఒక్కోలా ఉంటుంది.

ఇప్పుడు రెబల్స్ కింగ్‌మేకర్లా
గెలిచిన స్వతంత్రుల పాత్ర ఇప్పుడు కీలకం కానుంది. వీరు అధికార పార్టీలతో కలుస్తారా, స్వతంత్రంగానే ఉంటారా, మళ్లీ పాత పార్టీల్లో చేరతారా అన్నది ఆసక్తికరంగా మారింది. పార్టీ అండ లేకుండా గెలిచిన వీరికి అభివృద్ధి పనులు చేయించుకోవడం కూడా సవాలే. గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ఇప్పుడు అసలైన పరీక్ష. పార్టీలకు గుణపాఠంఈ ఫలితాలు పార్టీ పెద్దలకు ఓ పాఠం చెబుతున్నాయి. టికెట్లు ఇచ్చేటప్పుడు నాయకుల సిఫార్సులు, పొత్తుల లెక్కలే కాదు. స్థానికంగా ఎవరికి ప్రజాబలం ఉందో కూడా చూడాలి. ప్రజల్లో పట్టున్న నేతలను పక్కనపెడితే.. వాళ్లే స్వతంత్రులుగా మారి పార్టీ అభ్యర్థులకు పోటీ ఇస్తారు. ఈ పరిణామాలు వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపుపై ప్రభావం చూపొచ్చు. వార్డుల్లో గెలిచిన నేతలు రేపు పెద్ద రాజకీయాల్లోకి రావాలని కూడా అనుకోవచ్చు.మొత్తానికి ఏపీ పురపోరులో కూటమి ఆధిపత్యం ఒకవైపు ఉంటే, రెబల్స్ విజయాలు మరోవైపు పార్టీలకు గట్టి సందేశం ఇచ్చాయి. విశాఖలో వార్డులు, పిఠాపురంలో స్థానాలు, నెల్లిమర్ల, సాలూరులో చైర్‌పర్సన్ పీఠాలు.. ఇలా తమ బలాన్ని చూపించారు. పార్టీలు టికెట్లు పంచాయి. ఓటర్లు మాత్రం తమ తీర్పు చెప్పారు. జెండా లేకపోయినా జనబలం ఉంటే గెలవొచ్చని రెబల్స్ నిరూపించారు. వీరి తిరుగుబాటు రాబోయే రోజుల్లో పార్టీల్లో ఇంకెన్ని మార్పులు తెస్తుందో చూడాలి.

అనంతలో తేడా ఎక్కడ కొట్టింది.. బాబు ఆరా.. !

టీడీపీకి కంచుకోటగా భావించే అనంతపురం కార్పొరేషన్‌లో వైసీపీ విజయం సాధించడంపై సీఎం చంద్రబాబు ఆరా తీసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలోని 13 కార్పొరేషన్లలో 12 చోట్ల కూటమి గెలవగా, అనంతపురంలో వైసీపీ అభ్యర్థి రమేష్ గౌడ్ మేయర్ పీఠం దక్కించుకోనున్నారు. బీజేపీకి కేటాయించిన ఈ స్థానంలో ఓటమికి కారణాలపై చంద్రబాబు నేతల నుంచి నివేదిక కోరినట్లు సమాచారం.
టీడీపీకి కంచుకోట వంటి అనంతపురంలో వైసీపీ విజయం దక్కించుకోవడం వింతగా ఉంది. నిజానికి రాష్ట్ర వ్యాప్తంగా 13 కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగితే.. 12 చోట్ల కూటమి పార్టీలు విజయం దక్కించుకున్నారు. ముఖ్యంగా టీడీపీ, జనసేన పోటీ చేసిన కార్పొరేషన్లు, మునిసిపాలిటీలలో వందశాతం దక్కించుకున్నాయి. కానీ, అనంతపురం విషయానికి వస్తే.. ఇక్కడ వైసీపీ విజయం దక్కించుకుంది. దీంతో అసలు అక్కడ ఏం జరిగింది? అనే విషయం పై సీఎం చంద్రబాబు సీరియస్ అయినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్, ఫలితాల సరళి, అక్కడ జరిగిన రాజకీయ ఘర్షణలు.. వంటివి రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు వచ్చాయి. కానీ, అనూహ్యంగా ఇక్కడ వైసీపీ విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి రమేష్ గౌడ్ మేయర్ పీఠం ఎక్కనున్నారు. అయితే.. వాస్తవానికి ఈ సీటును బీజేపీకి కేటాయించారు. దీంతో టీడీపీ వర్గాలు, జనసేన కార్యకర్తలను కలసి కట్టుగా బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కానీ, ఎన్నికల అనంతరం.. ఇక్కడ వైసీపీ గెలుపు గుర్రం



ఎక్కడంతో కూటమి నాయకులు ఆశ్చర్యానికి గురయ్యారు.
రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో కూటమి హవా నడుస్తున్నప్పటికీ, అనంతపురం కార్పొరేషన్ పరిధిలో మాత్రం వైసీపీ గెలవడం, అందునా.. కూటమికి గట్టి మద్దతు ఉన్న జిల్లాలో ఇలా జరగడం వంటి అంశాలపై చంద్రబాబు సీరియస్ అయినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎన్నికల లెక్కింపులో రౌండ్ రౌండ్‌కు సమీకరణాలు మారుతుండం, వైసీపీ గట్టి పోటీ ఇవ్వడంతో, అసలు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోందనే విషయంపై చంద్రబాబు పార్టీ నేతలను అడిగి తెలుసుకున్నారు.

నివేదిక వచ్చాక..
బీజేపీ విషయంలో చంద్రబాబు సానుకూల దృక్పథంతోనే ఉన్నారు. అయితే.. ఈ క్రమంలోనే బీజేపీ కోరిన స్థానాల తో పాటు.. టీడీపీనుంచి పూర్తిస్థాయిలో సహకారం కూడా అందించారు. అందుకే మునుపెన్నడూ లేని విధంగా బీజేపీ పుంజుకుంది. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే.. తాజాగా జరిగిన స్థానిక ఎన్నికల్లో కమలం మరింత వికసించింది. కానీ, కీలకమైన కార్పొరేషన్ స్థానంలో బీజేపీ ఓటమి.. అందునా 5 వేల పైచిలుకు ఓట్ల తేడాతో పరాజయం వంటివి చంద్రబాబును కూడా ఆలోచనలో పడేశాయి. దీంతో ఆయన స్థానికంగా టీడీపీ నేతలు ఎలా వ్యవహరించారు? ఏం చేశారు? అనే విషయాలపై నివేదిక కోరినట్టు పార్టీ నేతలు తెలిపారు. నివేదిక వచ్చాక.. తప్పులను సరిచేస్తారని.. అంటున్నారు.

కాంగ్రెస్‌కు షర్మిల అవసరముందా...జగన్‌ను టార్గెట్ చేయడమే రాజకీయమా ?

కాంగ్రెస్ పెద్దలు గమనిస్తున్నారో లేదో కానీ ఏపీలో కాంగ్రె పూర్తిగా వట్టిపోయింది. స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులు పోటీ చేయడానికి ముందుకు వచ్చినా పట్టించుకునే వారే లేరని వాపోతున్న నేపథ్యం ఉంది. ఇక ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల పాత్ర గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అన్న భావన ఉంది. ఆమె స్థానిక ఎన్నికల వేళ కనీసం పార్టీ వైపు కన్నెత్తి చూడలేదు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఎంతసేపూ ఆమె తన అన్న జగన్ ని విమర్శించేందుకే పరిమితం అవుతున్నారు అన్నది కూడా ఉంది. రాజకీయాలో రక్త సంబంధాలకు తావు లేదు, అయితే వైసీపీ అధినేతగా మాజీ సీఎం గా ఆయన్ని విమర్శించడం లేదు, సొంత వ్యవహారాల మీదనే ఆమె విమర్శలు చేస్తున్నారు అన్నది మాత్రం చర్చగా ఉంది.

ఆమె వల్ల లాభమేంటి :
రెండేళ్ల క్రితం ఏపీ కాంగ్రెస్ కి అధినేతగా షర్మిలను తీసుకుని వచ్చారు. ఈ క్రమంలో పార్టీకి ఏమైనా మేలు జరిగిందా అంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉంది. వైఎస్సార్ కూతురు అన్న కారణంగానే ఆమెకు ఈ పదవి దక్కింది. కానీ ఆమె మాత్రం కాంగ్రెస్ ని ఏ విధంగానూ బలోపేతం చేయలేకపోయారు అన్నది నిశితమైన విమర్శగా ఉంది. ఆమె జగన్ ని టార్గెట్ చేస్తోంది. అది మీడియాలో వస్తోంది. ఆ హైప్ తోనే చాలు అనుకుంటే కాంగ్రెస్ పెద్దలు ఏపీ వైపు చూడాల్సిన అవసరం లేదని అంటున్నారు. ఎంతసేపూ వ్యక్తిగత విమర్శలకు ఆమె ప్రాధాన్యత ఇస్తారు అన్నది కూడా కాంగ్రెస్ లోనూ జనంలో ఉన్న భావనగా కనిపిస్తోంది.

ఎన్డీయేకు వ్యతిరేకంగా :
కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఎన్డీయేకు వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తోంది. మరి కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి ఊపిరి ఇస్తున్న టీడీపీ జనసేన బీజేపీ కూటమి మీద ఏపీలో కాంగ్రెస్ ఎంతలా పోరాడాలి. మచ్చుకైనా అది కనిపిస్తోందా అంటే లేనే లేదు అన్నదే జవాబుగా వస్తోంది. కాంగ్రెస్ అంటేనే దానికి ప్రత్యేకమైన రాజకీయ సిద్ధాంతం ఉంది. మరి దానికి ఏపీలో ఏ మేరకు షర్మిల తీసుకుని వెళ్తున్నారు అన్నది మరో ప్రశ్న. షర్మిల మాత్రం ఏపీలో కూటమి మీద విమర్శలు చేయడం కంటే జగన్ ని టార్గెట్ చేయడం మీదనే ఫోకస్ పెడుతున్నారు అని అంటున్నారు. నిజానికి జగన్, షర్మిల మధ్య వ్యక్తిగత కుటుంబ సంబంధిత వివాదాలు రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అవే ఇప్పుడు కాంగ్రెస్ వైపు నుంచి కూడా హైలెట్ అవుతున్నాయి. ఆ పార్టీ అజెండా అదే అన్నట్లుగా సెట్ చేసేశారు.

కాంగ్రెస్ పట్ల ప్రేమతోనా :
ఇక్కడ మరో ప్రశ్న కూడా ఉంది. షర్మిల కాంగ్రెస్ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరారా లేక కుటుంబ విభేదాలతో అన్న జగన్ కి వ్యతిరేకంగా రాజకీయంగా ఎదుర్కోవాలని చేరారా అంటే దానికి ఆమె కాంగ్రెస్‌లో చేరడానికి ఆస్తుల వివాదమే కారణమని నిర్ధారించే ఆధారాలు బహిరంగంగా లేవు కానీ జరుగుతున్న పరిణామాలు కుటుంబ వివాదాలు, రాజకీయ విమర్శలు ఇవన్నీ జనంలో చర్చగా ఉన్నపుడు ఈ తరహా అనుమానాలు జనంలో వ్యక్తమవుతున్నాయి. షర్మిల జాతీయ పార్టీకి సంబంధించి ఏపీకి ఒక నాయకురాలు. కానీ ఆమె రాజకీయాన్ని వ్యక్తిగత వివాదాలు అధిగమించేలా ప్రభావం చూపడం వల్లనే జనంలో ఈ భావన కలుగుతోంది అని అంటున్నారు.

ఏపీలో కాంగ్రెస్ ఐసీయూలోకి :
ఇప్పుడు కరడు కట్టిన కాంగ్రెస్ అభిమానులు అంతా దీని మీదనే చర్చించుకుంటున్నారు. వైఎస్సార్ చరిష్మాతో ఆయన కుమార్తె కాంగ్రెస్ పగ్గాలు చేపడితే పార్టీకి కొత్త ఊపు వస్తుందని భావించే వారు ఖంగు తినేలా రెండేళ్ల షర్మిల పీసీసీ చీఫ్ వ్యవహారం సాగింది అని అంటున్నారు. నిజానికి కాంగ్రెస్ కార్యకర్తలు ఆశించేది కుటుంబ వివాదాలపై ఆమె స్పందనలు కాదు రాష్ట్రంలో తమ పార్టీని తిరిగి నిలబెట్టే నాయకత్వం అని గట్టిగానే చెబుతున్నారు. ఇక నిజం చెప్పాలి అంటే షర్మిల రాకముందే ఏపీలో కాంగ్రెస్ తీవ్రంగా దెబ్బ తిని ఉంది. అలాంటి పార్టీని పైకి తీసుకుని వస్తారనే షర్మిలకు ఈ బాధ్యతలు అప్పగించారు. అయితే ఆమె వచ్చిన తర్వాత కాంగ్రెస్ పరిస్థితి ఎంత మెరుగుపడిందనేది కూడా ఇక్కడ పరిశీలిస్తే ఎక్కడ వేసిన గొంగళి అన్న జవాబు వస్తుంది.

సీట్లూ లేవు, ఓట్లూ లేవు :
కాంగ్రెస్ కి గత మూడు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా అసెంబ్లీలో లేదు, ఇక షర్మిల నాయకత్వంలో 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పోరాడింది. అపుడు కూడా ఒక్క అసెంబ్లీ స్థానాన్ని కూడా గెలుచుకోలేదు, అదే విధంగా పార్టీ ఓట్ల శాతం కూడా చాలా తక్కువ స్థాయిలోనే ఉందని అంటున్నారు. మరో వైపు షర్మిల స్వయంగా కడప లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆమెకు సుమారు 1.41 లక్షల ఓట్లు వచ్చాయి ఇక్కడ షర్మిల గెలుపు సాధించకపోయినా కాంగ్రెస్‌కు కొంత రాజకీయ చర్చను తీసుకురాగలిగారని అంటారు, ఆ మేరకు మాత్రమే సంతృప్తి పడాల్సి ఉంది.

పార్టీ నిర్మాణం ఏదీ :
వైసీపీలోకి కాంగ్రెస్ మొత్తం షిఫ్ట్ అయిపోగా అరకొరగా మిగిలిన పార్టీని పునర్నిర్మించే విధంగా షర్మిల ఏ మేరకు చర్యలు తీసుకున్నారు అన్నది ఇక్కడ ప్రశ్న. షర్మిల వల్ల కాంగ్రెస్ కి ఎంతో కొంత ప్రచారం వచ్చింది, అది మీడియాలోనే. కానీ గ్రాస్ రూట్ లో కాంగ్రెస్ అలాగే ఉంది అని అంటున్నారు. గ్రామాలలో ఈ రోజుకీ కాంగ్రెస్ కి ఎంతో కొంత ఓటు ఉంది, మరి దానిని పటిష్టం చేసే విధంగా యాక్షన్ ప్లాన్ ఉందా అనే లేదు అని జవాబు ఉంది. షర్మిల గతంలో రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేశారు, ఫలితాలు మాత్రం పెద్దగా లేవని అంటున్నారు. ఇక వచ్చే ఎన్నికలకు రెండేళ్ళ సమయం ఉంది. కాంగ్రెస్ కి పోటీ చేసేందుకు ఎంతమంది గట్టి అభ్యర్థులు ఉన్నారు అంటే కూడా సమాధానం లేదు.

కూటమి మీద ఉదాసీనత :
ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు సాగాయి. ఎన్నో సమస్యలు ఏపీలో ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయాలు, ఎన్నికల హామీలు, ఉద్యోగాలు, పెట్టుబడులు, రైతుల సమస్యలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వంటి అంశాలపై ప్రతిపక్ష పార్టీలు నిరంతరం ప్రశ్నించాల్సి ఉంది. ఈ విషయంలో కాంగ్రెస్ నాయకురాలిగా షర్మిల ఏమి చేస్తున్నారు అన్నది కూడా చర్చగా ఉంది. కూటమి మీద షర్మిల విమర్శలు తక్కువగా ఉన్నాయన్న భావన ఇక్కడే జనంలో ఏర్పడుతోంది. జాతీయ స్థాయిలో ఇండియా కూటమి ఎన్డీయేని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మరి ఏపీలో వామపక్షాలతో కలసి కాంగ్రెస్ కూటమిని గట్టిగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందా లేదా అంటే కూడా జవాబు వెతుక్కోవాల్సి వస్తోంది.

వాయుగుండంతో కుంభవృష్టి

విజయవాడ, నవంబర్ 5
తీవ్ర తుపాను మురసు తీరం దాటిన అనంతరం చూపించిన అసలు ప్రతాపం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దు జిల్లాలను అతలాకుతలం చేసింది. సాధారణంగా తుపాన్లు తీరం దాటిన తర్వాత బలహీనపడటం సహజమే అయినప్పటికీ, మురసు భూభాగంపైకి ప్రవేశించి తీవ్ర వాయుగుండంగా నెమ్మదిగా కదలడం వల్ల కుంభవృష్టిని కురిపించింది. ఆకాశానికి చిల్లు పడిందా అన్న రీతిలో గంటల వ్యవధిలోనే 20 నుంచి 27 సెంటీమీటర్లకు పైగా కుండపోత వర్షం నమోదైంది. తీర ప్రాంత జిల్లాలతో పాటు లోతట్టు ప్రాంతాలు అనూహ్య రీతిలో జలమయమై నదులు, వాగులు ఉగ్రరూపం దాల్చడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని నాలుగు కీలక జిల్లాల్లో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.గుంటూరు, పల్నాడు, బాపట్ల బెల్ట్‌లో వర్ష తీవ్రత అల్లకల్లోలం సృష్టించింది. గుంటూరు నగరంలో ప్రధాన రహదారులు చెరువులను తలపించగా, సమీప గ్రామీణ ప్రాంతాల్లో నల్లమడ వాగు, నక్కవాగులకు గండ్లు పడి కాకుమాను, పెదనందిపాడు మండలాల్లోని గ్రామాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. యద్లపాడులో ఐదున్నర గంటల వ్యవధిలోనే ఏకంగా 26.8 సెంటీమీటర్ల వర్షపాతం కురిసి రికార్డు సృష్టించింది. రహదారులపై వెళ్లే వాహనాలు కొట్టుకుపోయేంత స్థాయిలో వరద పోటెత్తింది. గోడలు కూలి, వరద నీటిలో గల్లంతై నలుగురు ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతను చాటుతోంది. లక్షలాది ఎకరాల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి, పత్తి, మిర్చి పైర్లు నీటమునిగి తీవ్ర నష్టం వాటిల్లింది.ఇక ఉమ్మడి కృష్ణా , ఏలూరు జిల్లాల్లోనూ వరద విలయం కొనసాగుతోంది. విజయవాడ పరిసర ప్రాంతాలతో పాటు ఎన్టీఆర్ జిల్లాలోని గంపలగూడెం, నందిగామ, తిరువూరు ప్రాంతాల్లో కట్టలేరు, వైరా నదులు ప్రమాదకర స్థాయికి మించి పొంగి ప్రవహిస్తున్నాయి. దాములూరు కాజ్‌వే, తోటమూల వద్ద రోడ్లు కొట్టుకుపోవడంతో దాదాపు 20కి పైగా గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఏలూరు నగరంలో లోతట్టు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకోగా, పశ్చిమ గోదావరి, ఏలూరు సరిహద్దుల్లోని పంట కాలువలు పొంగిపొర్లుతున్నాయి. ప్రకాశం బ్యారేజీ వద్దకు వరద ఉధృతి క్రమంగా పెరుగుతుండటంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.మరోవైపు తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలపై ఈ తుపాను ప్రభావం పెను విలయాన్ని మిగిల్చింది. అశ్వారావుపేట మండలంలో అత్యధికంగా 27.6 సెంటీమీటర్లు, దమ్మపేట, ములకలపల్లి మండలాల్లో 20 సెంటీమీటర్లకు పైగా కురిసిన వర్షానికి చెరువులు, వాగులు కట్టలు తెంచుకున్నాయి. పాల్వంచ-దమ్మపేట ప్రధాన మార్గంలో తాత్కాలిక అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడంతో భారీగా రాకపోకలు స్తంభించాయి. వైరా జలాశయం నిండుకుండలా మారగా, మల్లెపూల వాగు ముంచెత్తడంతో వేలాది ఎకరాల పంట పొలాలు నీటమునిగాయి. సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలిగింది. సత్తుపల్లి వద్ద చెరువులో చిక్కుకున్న వారిని కాపాడటానికి వెళ్లి ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందే గల్లంతయ్యారు.

పరిషత్ ఎన్నికల పోలింగ్‌లో కడప జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత

కడప: పరిషత్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కడప జిల్లాలో పలుచోట్ల తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పులివెందుల నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీంతో పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. పులివెందుల సమీపంలోని పార్నపల్లిలో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి తన అనుచరులతో కలిసి పోలింగ్ కేంద్రానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, ఎంపీకి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా అవినాశ్ రెడ్డి మాట్లాడుతూ... పెద్ద సంఖ్యలో బయటి వ్యక్తులు జిల్లాలోకి చొరబడ్డారని... రాళ్లు, కర్రలతో తిరుగుతూ వైసీపీ ఏజెంట్లను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పోలీసుల సమక్షంలోనే ఇదంతా జరుగుతోందని, తమ పార్టీ నేతలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు, ఆర్ తుమ్మలపల్లిలో టీడీపీ, వైసీపీ వర్గీయులు రాళ్లు, సోడా బాటిళ్లతో పరస్పరం దాడులు చేసుకున్నారు. పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. పెద్దముడియం మండలం గుండ్లకుంటలో రెండు పోలింగ్ కేంద్రాల నుంచి టీడీపీ ఏజెంట్లను వైసీపీ నేతలు బయటకు పంపించగా, పోలీసులు కల్పించుకుని వారిని తిరిగి లోపలికి పంపించారు. ఈ వరుస ఘటనల నేపథ్యంలో ఉద్రిక్త ప్రాంతాల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

94 శాతం స్ట్రైక్‌రేట్‌ను దాటాలి

రాష్ట్రంలో జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలను మించి, పరిషత్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. బుధవారం మూడు పార్టీల ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. స్థానిక స్థాయిలో ఏవైనా అభిప్రాయ భేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు, సుపరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మనం ప్రజలకు అండగా నిలిస్తే వారూ మనకు తోడుంటారని పేర్కొన్నారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా నేడు పరిషత్ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. మొత్తం 7,770 ఎంపీటీసీ, 582 జెడ్పీటీసీ స్థానాలకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ నేత పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ క్వారీలో వాచ్‌మెన్ అనుమానాస్పద మృతి

రేకుల షెడ్‌లో లభ్యమైన లక్ష్మీనారాయణ మృతదేహం

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం బెరువాడ సమీపంలోని కాకతీయ గ్రానైట్ క్వారీలో వాచ్‌మెన్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గురువారం తెల్లవారుజామున ఈ ఘటన వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే.. క్వారీలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న దారం లక్ష్మీనారాయణ (60) మృతదేహం క్వారీలోని ఓ రేకుల షెడ్‌లో లభ్యమైంది. విధుల్లో ఉన్న సమయంలోనే మృతి చెందడంతో ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. అయితే ఆయన మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు, స్థానికుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలిపారు. పోలీసుల విచారణ అనంతరం మృతికి గల కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

ఏపీ పరిషత్ ఎన్నికల్లో ఓటు వేసిన బోయపాటి శ్రీను

గుంటూరు: ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గుంటూరు జిల్లాలోని తన స్వగ్రామం పెదకాకానిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. సాధారణ పౌరుడిలాగే క్యూలో నిల్చొని తన వంతు వచ్చినప్పుడు ఓటు వేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న కొద్దిమంది అభిమానులు, స్థానికులతో ఆయన మాట్లాడారు. ప్రతి ఎన్నికల్లోనూ ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా సామాన్య ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తుంటారు. అందులో భాగంగానే బోయపాటి శ్రీను కూడా తన స్వస్థలంలో ఓటు వేసి తన పౌర బాధ్యతను నెరవేర్చారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

పెన్ పవర్

ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో రిటైర్.. 23 ఏళ్ల ప్రస్థానానికి ముగింపు



ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో సంచలన నిర్ణయం తీసుకున్నాడు. పోర్చుగల్ జాతీయ జట్టు తరఫున తన అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు ప్రకటించాడు. 23 ఏళ్ల పాటు సాగిన ప్రస్థానానికి వీడ్కోలు చెబుతూ సోషల్ మీడియాలో భావోద్వేగ వీడియోను పంచుకున్నాడు. పోర్చుగల్ తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా, అత్యధిక గోల్స్ చేసిన ఫుట్‌బాలర్‌గా రికార్డులు సృష్టించిన 41 ఏళ్ల రొనాల్డో.. ఇకపై జాతీయ జట్టు తరఫున మైదానంలో కనిపించడు. తనకు ఎంతో ప్రత్యేకమైన 7వ నంబర్ జెర్సీని తర్వాతి తరం ఆటగాడికి అందించనున్నట్లు వెల్లడించాడు.

"జాతీయ జట్టు తరఫున మైదానంలో నా ప్రయాణం నేటితో ముగుస్తోంది. నేను సాగించిన ప్రస్థానం పట్ల గర్వంగా ఉంది. పోర్చుగల్ కోసం నా శక్తినంతా ధారపోశాననే సంతృప్తితో వీడ్కోలు చెబుతున్నా" అని రొనాల్డో తన సందేశంలో పేర్కొన్నాడు. అభిమానులు, కుటుంబ సభ్యులు, తనతో కలిసి ఆడిన సహచరులకు కృతజ్ఞతలు తెలిపాడు. 7వ నంబర్ జెర్సీ ఇక మరొకరి సొంతమైనా.. దానిని ధరించిన గర్వం తనకు ఎప్పటికీ ఉంటుందని చెప్పాడు.

కోచ్‌తో వివాదం.. చివరి రోజుల్లో కలకలం

రొనాల్డో అంతర్జాతీయ కెరీర్ ముగింపు ప్రకటనకు ముందు పోర్చుగల్ జట్టులో పరిణామాలు చర్చనీయాంశమయ్యాయి. ప్రధాన కోచ్ జార్జ్ జీసస్‌తో అతడికి విభేదాలు తలెత్తాయి. సెప్టెంబర్ 27న నార్వేతో జరిగిన నేషన్స్ లీగ్ మ్యాచ్‌లో పోర్చుగల్ 2-1తో గెలిచినా.. రొనాల్డోకు ఒక్క నిమిషం కూడా ఆడే అవకాశం దక్కలేదు. ఫిట్‌నెస్ నిర్వహణలో భాగంగా తనకు విశ్రాంతి ఇస్తారని తొలుత చెప్పారని, ఆ తర్వాత నార్వేతో మ్యాచ్‌లో సుమారు 30 నిమిషాలు ఆడిస్తానని కోచ్ హామీ ఇచ్చాడని రొనాల్డో వెల్లడించాడు. విరామ సమయంలో వార్మప్ చేసినా మైదానంలోకి దిగే అవకాశం రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశాడు.

మ్యాచ్ తర్వాత మీడియాకు పరిస్థితిని వివరిస్తానని కోచ్ తనతో అంగీకరించిన విషయానికి భిన్నంగా మాట్లాడాడని రొనాల్డో ఆరోపించాడు. అయితే జట్టును ఎంపిక చేసే బాధ్యత తనదేనని జీసస్ స్పష్టం చేశారు. ఈ వివాదం నేపథ్యంలో డెన్మార్క్‌తో మ్యాచ్‌కు ముందు కోపెన్‌హేగన్‌లోని జట్టు శిబిరం నుంచి రొనాల్డో వెళ్లిపోయాడు. దీనిపై పోర్చుగల్‌లో విమర్శలు వెల్లువెత్తాయి. అనంతరం తన నిర్ణయం తప్పేనని అంగీకరించిన రొనాల్డో.. సహచర ఆటగాళ్లు, అభిమానులకు క్షమాపణలు చెప్పాడు.ఈ ఘటనపై పోర్చుగల్ ఫుట్‌బాల్ సమాఖ్య అతడికి 30 రోజుల సస్పెన్షన్‌తో పాటు 255 యూరోల జరిమానా విధించింది. అయితే ఆ శిక్షను వెనక్కి తీసుకోవడంతో తర్వాతి మ్యాచ్‌లకు అతడు అందుబాటులో ఉండే అవకాశం లభించింది. 2026 ప్రపంచకప్ తర్వాత అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలకాలని గతంలో భావించిన రొనాల్డో.. సమాఖ్య అధ్యక్షుడు పెడ్రో ప్రోయెంకా సూచనతో ఆ నిర్ణయాన్ని పునరాలోచించినట్లు కథనంలో పేర్కొన్నారు.

రొనాల్డో రికార్డుల ప్రస్థానం

2003 ఆగస్టులో కజకిస్థాన్‌తో మ్యాచ్ ద్వారా పోర్చుగల్ జట్టులోకి అడుగుపెట్టిన రొనాల్డో.. ఆ మరుసటి ఏడాదే యూరో 2004 ఫైనల్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో గ్రీస్ చేతిలో పోర్చుగల్ ఓడిపోయినా.. జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. 2006 ప్రపంచకప్, 2012 యూరో కప్‌లలో పోర్చుగల్ సెమీఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు. 2016 యూరో కప్ ఫైనల్‌లో ఫ్రాన్స్‌తో తలపడిన సమయంలో గాయంతో తొలి అర్ధభాగంలోనే రొనాల్డో మైదానం వీడాడు. అయినప్పటికీ పక్కన నిలబడి సహచరులను ఉత్సాహపరిచాడు. అదనపు సమయంలో ఎడెర్ చేసిన గోల్‌తో పోర్చుగల్ తొలి యూరో కప్ టైటిల్‌ను అందుకుంది. 2019లో స్విట్జర్లాండ్‌పై సెమీఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించి నేషన్స్ లీగ్ తొలి టైటిల్ గెలవడంలోనూ రొనాల్డో కీలక పాత్ర పోషించాడు. 2025లో స్పెయిన్‌తో ఫైనల్‌లోనూ గోల్ చేసి రెండోసారి నేషన్స్ లీగ్ విజేతగా నిలిచిన జట్టులో భాగమయ్యాడు.

పోర్చుగల్ తరఫున 234 మ్యాచ్‌లు ఆడి 146 గోల్స్ చేసిన రొనాల్డో.. పురుషుల అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో ఈ రెండు విభాగాల్లోనూ ప్రపంచ రికార్డులు నెలకొల్పాడు. 2026 ప్రపంచకప్‌లో ఆరు వేర్వేరు టోర్నీల్లో గోల్స్ చేసిన తొలి ఆటగాడిగా మరో ఘనత సాధించాడు. యూరో కప్ చరిత్రలో అత్యధికంగా 14 గోల్స్, 30 మ్యాచ్‌లు ఆడిన రికార్డులు కూడా అతడి పేరిటే ఉన్నాయి.

పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించిన భారత్.. షేక్‌హ్యాండ్ ఇచ్చి కూల్ చేసిన ఇండియన్ ప్లేయర్స్



బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని నేషనల్ స్టేడియం వేదికగా (గురువారం, నవంబర్ 5, 2026) జరిగిన శాఫ్ ఛాంపియన్ షిప్ 2026 గ్రూప్-బి ప్రారంభ పోరులో భారత ఫుట్‌బాల్ జట్టు 3--2 గోల్స్ తేడాతో పాకిస్తాన్‌పై అదరిపోయే విక్టరీ సాధించింది. దాయాదిపై గెలుపుతో గ్రూప్-బి పాయింట్ల పట్టికలో ఇండియా టాప్‌లోకి దూసుకెళ్లగా.. మ్యాచ్ ముగిసిన తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు కరచాలనం చేసుకోవడం హాట్ టాపిక్ గా మారింది.

ఫస్ట్ హాఫ్‌లో సుహైల్ భట్ ఊచకోత:

మ్యాచ్ ప్రారంభం నుంచే పాకిస్తాన్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన టీమిండియా వరుస గోల్స్‌తో విరుచుకుపడింది. ముఖ్యంగా సుహైల్ అహ్మద్ భట్ మ్యాచ్ ప్రారంభమైన 14వ నిమిషంలో తొలి గోల్, 20వ నిమిషంలో రెండో గోల్ సాధించి భారత్‌కు 2--0 లీడ్ దక్కేలా చేశాడు. ఇక 32వ నిమిషంలో మంగ్లెన్‌థాంగ్ కిప్జెన్ మూడో గోల్ సాధించి పాక్ డిఫెన్స్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. దీంతో పాక్ కు లభించిన పెనాల్టీ చాన్స్ నాన్-కన్వర్ట్ కావడంతో (షాయక్ దోస్త్ మిస్ చేశాడు) టీమిండియా ఫస్ట్ హాఫ్ ని 3--0 లీడ్‌తో ముగించింది.

సెకండ్ హాఫ్‌లో పాక్ కమ్‌బ్యాక్ డ్రామా:

సెకండ్ హాఫ్‌లో పుంజుకున్న పాకిస్తాన్ మ్యాచ్ ముగిసే సమయంలో భారత్ పై తీవ్ర ఒత్తిడి పెట్టింది. అట్యాకింగ్ పెంచిన పాక్ తరఫున నజీబ్ ఉల్లా (91వ నిమిషం), ఆలమ్‌గిర్ ఖాజీ (94వ నిమిషం) ఇంజ్యూరీ టైమ్‌లో రెండు గోల్స్ కొట్టి మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చారు. అయితే, భారత డిఫెండర్లు చివరి క్షణాల్లో అద్భుతంగా కంట్రోల్ చేసి, 3--2తో విజయాన్ని ఖాయం చేసుకున్నారు. ఈ విజయంతో గ్రూప్-బిలో భారత్ అగ్రస్థానంలో నిలవగా.. తమ నెక్స్ట్ మ్యాచ్‌లో బుధవారం (నవంబర్ 11న) మాల్దీవులతో ఇండియా తలపడనుంది.

ఆర్సీబీ రిటెన్షన్ లిస్ట్ 2027: కోహ్లీ, పాటీదార్ సేఫ్.. ఛాంపియన్ టీమ్ నుంచి 6 స్టార్స్‌పై వేటు?



ఐపీఎల్ 2027 మిని వేలానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ తమ జట్టు వ్యూహాలపై స్పష్టమైన ప్లాన్‌తో ముందుకు వెళ్తోంది. టైటిల్ విన్నింగ్ కోర్‌ను కాపాడుకుంటూనే, జట్టు బ్యాలెన్స్ కోసం కొందరు ఆటగాళ్లను రిలీజ్ చేసేందుకు యాజమాన్యం సిద్ధమైంది. విరాట్ కోహ్లీ, కెప్టెన్ రజత్ పటిదార్‌లతో పాటు ప్రధాన బౌలర్లను రిటైన్ చేసుకోనున్న ఆర్సీబీ.. రొమారియో షెఫెర్డ్, నువాన్ తుషార లాంటి కీలక ఆటగాళ్లకు గుడ్‌బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

ఆర్సీబీ రిటైన్ చేసుకునే ఆటగాళ్లు :

ఆర్సీబీ జట్టు నిలకడను దెబ్బతీయకుండా ఉండేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ ప్రధాన ఆటగాళ్లను కొనసాగించనుంది.

బ్యాటింగ్ విభాగం: రికార్డుల వీరుడు విరాట్ కోహ్లీ, కెప్టెన్ రజత్ పాటిదార్, దేవదత్ పడిక్కల్, ఫిలిప్ సాల్ట్, టిమ్ డేవిడ్, జితేష్ శర్మ, జోర్డాన్ కాక్స్.

ఆల్‌రౌండర్లు: కృనాల్ పాండ్యా, వెంకటేష్ అయ్యర్, జాకబ్ బెథెల్.

బౌలింగ్ విభాగం: జేమ్స్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్, రసిఖ్ దార్ సలామ్, సుయాష్ శర్మ, స్వప్నిల్ సింగ్, జాకబ్ డఫీ.

యంగ్ టాలెంట్: వికీ ఓస్త్వాల్, సాత్విక్ దేశ్‌వాల్, కనిష్క్ చౌహాన్, విహాన్ మల్హోత్రా.

బెంగళూరు వదిలేయబోతున్న ప్లేయర్లు

ఐపీఎల్ మిని వేలంలో కొత్త బౌలింగ్ ఆప్షన్ల కోసం పర్స్ బ్యాలెన్స్ పెంచుకోవడానికి ఆర్సీబీ కొందరిపై వేటు వేయబోతుంది.

రొమారియో షెఫెర్డ్, నువాన్ తుషార: విదేశీ కోటా సర్దుబాటులో భాగంగా వీరిద్దరినీ రిలీజ్ చేయనున్నారు.

యష్ దయాళ్: ఫిట్‌నెస్, లభ్యత ఆధారంగా యష్ దయాళ్‌ను వదిలేసే ఛాన్స్ ఉంది.

మంగేష్ యాదవ్: రూ. 5.20 కోట్లకు కొనుగోలు చేసినప్పటికీ, వేరొక వేరియేషన్ బౌలర్ కోసం ఇతడిని రిలీజ్ చేయవచ్చు.

ఇతర ఆటగాళ్లు: రిచర్డ్ గ్లీసన్, అభినందన్ సింగ్.

షెఫెర్డ్, దయాళ్, తుషారలను విడుదల చేయడం ద్వారా ఆర్సీబీ సుమారు రూ. 8.10 కోట్ల పర్స్ బ్యాలెన్స్‌ని మరింత పెంచుకోనుంది.



చిరంజీవి, బాలయ్య, వెంకటేష్, నాగార్జున కాంబోలో మూవీ రాబోతోందా?





గత కొన్ని సంవత్సరాల నుంచి వీళ్ళ నలుగురిని కలిపి సినిమా చేయడానికి చాలామంది దర్శకులు ప్రొడ్యూసర్లు ఆసక్తి చూపిస్తున్నప్పటికి అది కార్యరూపం దాల్చడం లేదు.

గత 4 దశాబ్దాలుగా తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తమకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకొని, తరాలు మారుతున్న బాక్సాఫీస్ వద్ద తిరుగులేని స్టార్లుగా వెలుగొందుతున్న నలుగురు దిగ్గజాలు చిరంజీవి,బాలయ్య, వెంకటేష్, నాగార్జున. ఇతర భాషల నుంచి ఎదురయ్యే పోటీని తట్టుకుని తెలుగు సినిమా ఇండస్ట్రీని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర వహించారు. సీనియర్ హీరోలుగా గుర్తింపును సంపాదించుకున్న ఈ నలుగురు హీరోలు ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోలతో పోటీ పడుతున్నారు. ఇప్పటికీ వాళ్ల నుంచి వచ్చే సినిమాలు ఇండస్ట్రీ రికార్డులను బ్రేక్ చేయగలుగుతున్నాయి.

ైటర్లకి సవాలుగా మారిందా

త కొన్ని సంవత్సరాల నుంచి వీళ్ళ నలుగురిని కలిపి నిమా చేయడానికి చాలామంది దర్శకులు ప్రొడ్యూసర్లు సక్తి చూపిస్తున్నప్పటికి అది కార్యరూపం దాల్చడం లేదు. రణం ఏంటంటే ఈ నలుగురు ఇమేజ్ ను బ్యాలెన్స్ స్తూ ఒక కథని రాయడం అనేది అసాధ్యం. ఒకరి ్యరెక్టర్ కి ఇంపార్టెన్స్ పెరిగితే మరొకరి కి ప్రాధాన్యత గ్గిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఆ థను హ్యాండిల్ చేయడం చాలా కష్టంతో కూడుకున్న పని ఇప్పటికే చాలామంది రైటర్లు ప్రయత్నించి వదిలేసారు...

ఈ నలుగురిని కలిపే దర్శకులు ఉన్నారా?

ప్రస్తుతం ఇండస్ట్రీలో ఈ నలుగురితో సపరేట్ గా సినిమాలను చేస్తున్న దర్శకులు ఉన్నారు. కానీ వీళ్ళను కలిపి సినిమాలను చేయగలిగే దర్శకులు ఎవరున్నారు అనే దోరణిలో కొన్ని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీలో రాజమౌళికి ఈ నలుగురిని హ్యాండిల్ చేసే కెపాసిటి ఉంది. కానీ ప్రస్తుతం ఆయన వరల్డ్ సినిమా స్థాయికి వెళ్తున్నాడు. కాబట్టి ఈ నలుగురితో సినిమా చేయడం కష్టమనే చెప్పాలి.

ఇక తమిళ్ సినిమా ఇండస్ట్రీ విషయానికి వస్తే రీసెంట్ గా 'జైలర్ 2' సినిమాతో సూపర్ సక్సెస్ ని సాధించిన నెల్సన్ కి సైతం ఈ నలుగురి ఇమేజ్ ను హ్యాండిల్ చేస్తూ సక్సెస్ ని సాధించగలిగే కెపాసిటి ఉంది. కానీ దానికి తగ్గట్టు కథ దొరకాలి. అలాంటి కథని కనుక రాసుకోగలిగితే మాత్రం నెల్సన్ ప్రతి ఒక్కరి ఇమేజ్ కి తగ్గట్టుగా వాళ్ళను డిఫరెంట్ స్టైల్ లో చూపించే ప్రయత్నం చేస్తాడు. జైలర్ 2 రజనీకాంత్ ను డిఫరెంట్ గా ప్రజెంట్ చేస్తూ, భారీ లెవెల్లో ఎలివేట్ చేస్తూ ప్రతి ఒక్కరిని మంత్రముగ్ధుల్ని చేశాడు...

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965